సరస్వతీ గ్రంథమండలి :

అప్పుడు

భమిడిపాటి కామేశ్వరరావు

పబ్లిషర్సు : అద్దేపల్లి అండ్ కొ

సరస్వతీ పవర్ ప్రెస్


రాజమహేంద్రవరము

ఆప్రైడి

(మూడు ప్రదర్శనాలు)

కర్త: మోలియర్
అనువాదకర్త: భమిడిపాటి కామేశ్వరరావు

ఒప్పనిసరి ; పట్టించేవాళ్ళు ; పుటుక



పబ్లిషర్సు : అద్దేపల్లి అండ్ కో
సరస్వతీ పవర్ ప్రెస్
రాజమహేంద్రవరము


మొదటి ముద్రణం, ఏప్రిల్ 1939
రెండవ ముద్రణం, జూలై 1941
మూడవ ముద్రణం, అక్టోబరు 1946

హెచ్చరిక


కేవల వినోదం నిమిత్తమైనాసరే, లేక సొమ్ము వసూలు చేసుకునే నిమిత్తమైనాసరే, ఈ ప్రదర్శనాలలో ఏదైనా సభఎదట ఆడదలచిన ప్రతి సంఘం వారున్నూ, ముందుగానే, గ్రంథకర్తకి వ్రాసి లిఖితానుమతి పొందక పోవడం కాపీరైట్ చట్ట ప్రకారం ఒకనేరం గనక, ఆసంగతి గమనించి లిఖితానుమతి పొంది తరవాతనే ఆడుకోవాలి.

భమిడిపాటి కామేశ్వరరావు
రాజమండ్రి

Saraswathi Power Press, Rajahmundry
Printed and Published by
A. Lakshmanaswamy Naidu
For Addepally & Co., Educational Publishers
Order No. 4178 — 2-10-46



తప్పొప్పుల పట్టిక



మోలియర్

"మోలియర్" ఒక ఫ్రెంచికవి; నాటకకారుడు; నటుడు. అతని పుట్టుక 1622; మరణము 1673. హాస్యరస ప్రపంచంలో అతనిది పెద్దపేరు. అతడు సుమారుగాముప్పై ప్రహసనాలు వ్రాశాడు. అతని కథాసందర్భం అపూర్వం; చమత్కారం అఖండం; అనుభవం అపారం; భాషాజ్ఞానం అద్వితీయం; హాస్యం తీవ్రం. "అప్పుడు" తన దేశంలో ఉండే సంఘంయొక్క దురాచారాలున్నూ, వ్యక్తులయొక్క అవగుణాలున్నూ, అతడు పరిహసించి వ్రాసినా, శాశ్వతత్వం ఇచ్చే లక్షణాలు కొన్ని అతని రచనలో ఉండడం వల్లే, నేటి వరకూ అతని ప్రదర్శనాలు అన్యదేశీయుల్ని కూడా అలరిస్తున్నాయి. ఈ ప్రదర్శనాల్లో ఉన్న విశేషాలు ఆ మోలియర్‌వి; దోషాలు అనువాదకులవి. అట్లా ఒప్పుకోవడమే అనువాదకుల యొక్క ధర్మం.

తప్పనిసరి

["మోలియర్" రచియించిన ప్రహసనా[illegible] ప్రహసనానికి ఇది అనుసరణం, చాలా భాగం అనువాదం. ఇది 27–3–30 తారీఖున, ఆర్ట్సుకాలేజీలో, ఒక సమావేశ సందర్భంలో మొదటిసారి ప్రదర్శించారు.]

పాత్రలు.

1. శానయ్య—తప్పనిసరి వైద్యుడు
2. ధనమయ్య—మధ్యవర్తి
3. జాలయ్య—గృహస్థు
4. చలమయ్య } జాలయ్య నౌకర్లు
5. చింతయ్య } జాలయ్య నౌకర్లు
6. కాశీ—లలితకి ప్రియుడు.
7. మరకమ్మ—శానయ్య భార్య
8. లలిత—జాలయ్య కూతురు

పాత్రధారులు.

1. శానయ్య—పాలగుమ్మి వీరభద్రేశ్వరరావు
2. ధనమయ్య—మంగిపూడి సుందేశ్వరరావు
3. జాలయ్య—ఆచంట వెంకటసుబ్బారాయుడు
4. చలమయ్య—మద్దిరాల సత్యనారాయణరావు
5. చింతయ్య—పుచ్చా పూర్ణానందం
6. కాశీ—టి. వి. చలపతిరావు
7. మరకమ్మ—మద్దూరి శ్రీరామమూర్తి
8. లలిత—టి. వి. కృష్ణరావు

1వ రంగం

[శానయ్యా మరకమ్మలు రంగముమీదికి దెబ్బలాటలో రావాలి]

శానయ్య—తెలిసిందా! మనదగ్గిర అల్లాంటివి చేపవ్! అనవలిసింది నేను, వినవలిసింది నువ్వు.

మరకమ్మ—ఇదిగో చెబుతున్నాను. నా యిష్టంవచ్చినట్లు నువ్వుఉండాలి. కోరికోరి నేను కిన్నుకట్టు గుంటూ నీరాలు గాయి చేష్టలు అనుభవించడానికి కాదు.

శానయ్య—దైవమా! పెళ్ళాంఅనేపదార్థాన్ని కలిగి ఉండడంలో ఎంతబాధ పెట్టితివిరా! అందుకనే పెద్దల న్నాట—స్త్రీ అనే టటువంటి శక్తికంటె శాకినీఢాకినీలు నయం అని!

మరకమ్మ—పెద్దమూష్కులమాట పట్టుగుని ఈచిన్నజ్ఞాని ఏం ఊరేగుతున్నారండీ!

శానయ్య—జ్ఞానిఅంటే! కాకపోవడవేం? రోజులు బాగుండక వర్తమానకాలంలో కష్టాలు కొట్టుగుంటే ఏమున్నాను! ఈప్రస్తుతం కష్టాలు కొట్టేవాళ్ళల్లో, ఈ భూప్రపంచంలో నాతో సరిసమానంగా దేన్నిగురించి అయినా సరే వాదించగల చవటవిగాని, నాకుమల్లే ఒక గొప్పగాయకుడి దగ్గిర ఆరేళ్ళపాటు శృతివేసిన సన్యాసివి గాని, మాటలు ఇంకా రాకుండానే సంస్కృతం యావత్తూ అప్పగించగల దద్దమ్మని గాని, చూపించు! సవాల్! మీసం మీద చెయ్యి!

మరకమ్మ—ఇదేంఘోరణమ్మా! ఏదేనా జాడ్యమేమో!

శానయ్య—ఓసి నీకు జాడ్యాం రానూ! మరకమ్మ పని పహిలాపచ్చీస్‌గా ఉందే!

మరకమ్మ—'సరే' అని నేనీ పెళ్ళికి ఒప్పుగున్నది, ఎంత పాపిష్టి గడియోకద!

శానయ్య—ఇల్లా నా నాశనానికోసం నాచేత ఒప్పించిన ముసిలివాడు ఎంత పాపిష్టి కుంకోగద!

మరకమ్మ—మన పెళ్ళి గురించి నువ్విల్లా ఎందు కేడుస్తావు? నేను పెళ్ళాంగా దొరకినందుకు నువ్వు ఆ పరమేశ్వరుడికి అనవతతం మొక్కుతూండొద్దూ! నావంటి పెళ్ళానికి భర్తగా ఉండేటందుకు నీకు అర్హత ఎక్కడేనా ఉండేడిసిందీ అసలు? ఆలోచించి చూసుకో!

శానయ్య—అవును, సరే, నువ్వన్నట్టు! నువ్వు నాకు ఎక్కడలేని గౌరవం తెప్పించావు! పెళ్ళినాడే నాకు కడుపు నిండిపోయింది. అమ్మో! బతుకు! నన్నాట్టే కదపకు, ఈ మాటా ఆనూతు రేగచ్చు! మరి...

మరకమ్మ—మరి! ఏమిటి నువ్వనబోయేది?

శానయ్య—చాల్లేస్తూ! ఆగు. నాకు తెలిసిందేదో నాకు తెలుసు. వెనక నువ్ చేసిన పూజాఫలమే నేను నీకు పట్టు పడడం.

మరకమ్మ—నువ్వు నాకు దొరకడం నా అదృష్టం పండడం వల్లా? నీ పిండం! చిప్పా దొప్పా చేతికి తెచ్చావ్, పోకిరీవి,

దగాకోరువి, లుచ్చావి, నా ఆస్తియావత్తూ తినేశావ్!

శానయ్య—పచ్చిఅబద్ధం, శుద్ధఅబద్ధం. నీఆస్తి తిన్లేదు. ఇది చేశాను (బొటనవేలు నోటికేసి చూపిస్తాడు.)

మరకమ్మ—ఇంతింత చోళ్ళాపే అమ్ముకునిపెట్టి ఇల్లంతా ఒకడకి తెచ్చావ్!

శానయ్య—దానినే ఉన్నవాళ్ళల్లో సర్దుకోడం అంటారు.

మరకమ్మ—చెప్పాపెట్టే సిగ్గు, (హావ్వ) పడుకునే మంచం కుక్కికూడా అమ్మేశావ్!

శానయ్య—పోనీ, నువ్వు పెంకరాత్తే లేవమ్మా!

మరకమ్మ—చివరికి కొంపలో పూచికపుడకం తేనా లేకుండాచేసి,...

శానయ్య—పోనీ, ఎక్కడికేనా వెళ్ళడానికీ దానికీ, తేలిగ్గా ఉంటుంది!

మరకమ్మ—అహోరాత్రాలు తెగతాగుడు; పేక జూదం!

శానయ్య—విచారం అనేది మనస్సుకి తెలియకుండానూ!

మరకమ్మ—ఇంట్లోకి ఎటుచూసినా పిల్లగుంటగదా, ఏమిటి దరి? వీళ్ళని ఏం జెయ్యను?

శానయ్య—ఆలోచనెందుకు, ఏదో ఓటి చెయ్!

మరకమ్మ—నెత్తిమీద నలుగురు పిల్లలున్నారు!

శానయ్య—దింపి నేలమీద నుంచోపెట్టు, పోనీ!

మరకమ్మ—అస్తమానం వాళ్ళు అన్నంకోసం రాగాలే!

శారదమ్మ—అన్నం అరిగేసవప్పుడల్లా అట్టు తిరగేస్తూండు. అదిగో పొయ్యి దగ్గర. [illegible]ంపు నేను పూర్తిగా తినేసి తాగేసిన తరవాత, [illegible] [illegible]నాననే, [illegible] జుట్టు పట్టిస్తే నే [illegible]న్నానా?

మరకతమ్మ—కాలం ఎప్పుడూ ఒకలా [illegible]నే ఉంటు[illegible], తాగుబోతు సన్యాసి!

శారదమ్మ—ఒసేవ్, పెళ్లాం, నువ్వు కోపం జోరు తగ్గాలి; తగ్గించు.

మరకతమ్మ—నీ హస్తిష్టలూ [illegible]లూ నేను పడాలనా, ఏ నాటు!

శారదమ్మ—కోపం వస్తే [illegible]రనియకు, ప్రియురాలీ!

మరకతమ్మ—ఏ ధర్మం నువ్వు ఆచరించడం లేదు. నీకు స్వారకం [illegible] స్వర్గాలోకి దింపడం నాకు తెలియదనే [illegible]?

శారదమ్మ—ప్రియభార్యా! నాకూ కోపం అలేపి ఉండక పోదు, [illegible] తగిలె[illegible]! [illegible], [illegible] మెత్తిరిగి ఉంది.

మరకతమ్మ—ఈ బెదిరింపులు ఎవరికు[illegible]!

శారదమ్మ—ఓసి చిట్టి[illegible]! చిలుకలకొలికీ! నీ వీపు చిట చిటలాడు[illegible]ందా?

మరకతమ్మ—నువ్వంటే నాకు చీమంతైనా భయంలేదు. కనబడుతుందిగా!

శానయ్య—హా ప్రియురాలా, అర్ధాంగీ! దెబ్బలు నా సొమ్ము. అల్లాంటి నా దెబ్బల సొమ్ముతిని నాకు ఋణపడి ఉండాలనా నీ తొందర !

మరకమ్మ—ఈ మాటలకి నేను జడుస్తాననా ?

శానయ్య—నా కోర్కుల పంటా! నీ కణతమీద ఒక్కటి ప్రసాదించడానికి అనుజ్ఞ ?

మరకమ్మ—తాగుబోతా!

శానయ్య—తంతాను!

మరకమ్మ—సారాపీపా!

శానయ్య—చావగొడతాను

మరకమ్మ—[illegible]గొట్టా!

శానయ్య—చితక్కొట్టేసు గనక!

మరకమ్మ—సామిద్రోహీ, డాబుల్రావ్, దగాకోర్, సిరికి పందా! అభాంద్రా! ఫాజీ! టోపీదాస్!

శానయ్య—అయితే నీకు కావాలి (కర్రతో పెళ్ళాన్ని బాత్తాడు.)

మరకమ్మ—(గోలపెడుతూ) అయ్యో! అయ్యో!

శానయ్య—నాలిక కట్టడానికి గత్యంతరం లేకపోతే చావనామరి ?

(చెయ్యిచాచి, ఆగమని సంజ్ఞచేస్తూ వనమయ్యవస్తాడు.)

వనమయ్య—ఆగాలి! తగ్గాలి! ఉండాలి! మనిషివా దున్న పోతువా ? ఎవడు చెప్పాడయ్యా నీకు ? ఎవడేనా నవ్వి

పోయేను గనక. సెబాసు! ఛీ! ఛీ! ఇల్లాంటయ్యా పెళ్ళాన్ని చావగొట్టడం!

మరకమ్మ—(నడుము మీద చేతులు పెట్టుకుని, నిదానించి, పక్కచూపులుచూసి, వనమయ్యని వెక్కి తరిమి, కవ్వించి, చివరకి అతణ్ణి ఒక్క చెంపకాయ వేసి)

ఒకవేళ నన్ను కొట్టగలందులకు, ఆయన్ని నేనే ప్రార్థించి ఉంటే అప్పుడు? అప్పుడేమంటావ్, వనమయ్యా!

వనమయ్య—(తలతిప్పుతూ) ఓహో! అల్లా అయితే మంచిదే, ముమ్మాటికీ మంచిది!

మరకమ్మ—ఇక్కడ నీ జోలి ఏముంది?

వనమయ్య—లేదండి, బుద్ధితక్కువ నాదే.

మరకమ్మ—నోచ్చుతగ్గు వాజమ్మలాగ, వేళ్ళు చెరొయ్యిచొప్పడూ, మొగుళ్ళు పెళ్ళాలని ఇష్టం వచ్చినట్టు చావ గొట్టుకోకుండా?

వనమయ్య—నేను నిష్క్రమిస్తానులే, అమ్మా!

మరకమ్మ—నీ సమాధానం ఏమిటో చెబుదూ?

వనమయ్య—సమాధానం ఏముంది ఇహ, నా శ్రార్థం.

మరకమ్మ—పాతకంలో పుడకలా అడ్డొచ్చావు గాని, నీకు హక్కేమిటిల్లా రావడానికి?

వనమయ్య—ఏమీ లేదు.

మరకమ్మ—ఈ పాటి నీ పని నువ్వుచూసుకో,

వనమయ్య—ఇంకేముంది మాట్లాడానికి.

[illegible]—నేను దెబ్బలు తింటాను. నాయిష్టం.

(అని [illegible]మీదికి [illegible]స్తుంది)

వనమయ్య—[illegible]గంలా ఉన్నావ్. తిను.

[illegible]—అల్లాంటప్పుడు నీకేం నొప్పి?

వనమయ్య—[illegible] నన్నావ్.

[illegible]—[illegible] సంసారాల్లో ఎప్పుడూ ఇల్లాంటివి [illegible] యెక్కడ [illegible] సహజం!

(అనిమళ్ళీ [illegible] వనమయ్యమీదికి తగిలిస్తుంది. అతడు [illegible] దగ్గరికి [illegible])

వనమయ్య—ఏమంటావోయ్!

శానయ్య—ఛీ అవతలకి పో.

వనమయ్య—[illegible]!

శానయ్య—ఓరోరి! పోరా

వనమయ్య—ఒక్కమాట

శానయ్య—ఒక్క దెబ్బ (అని విసిగెత్తి చివరకి వనమయ్యని కర్రతో ఒక్కటేస్తాడు.)

వనమయ్య—(దణ్ణంపెడుతూ) బాబూ! మనస్ఫూర్తిగా కోరుతున్నాను, నా అపరాధం క్షమించు. కానీ, నీ భార్యని ఇంకా చావగొట్టి చెప్పులు[illegible]య్, కావలిస్తే నేనుకూడా ఓభుజం వేస్తాను.

శానయ్య—అక్కర్లేదు.

వనమయ్య—(కష్టంగా) అబ్బా! అది మళ్ళీ వల్లకాదేం?

శానయ్య—నా యిష్టం వస్తేనే కొడతాను. నా యిష్టం కానప్పుడు నేనుకొట్టను.

వనమయ్య—బాగుంది, నాయనా, బాగుంది.

శానయ్య—అది నా పెళ్ళాం. ఏమ్మనా? లేక నీదే నీపెళ్ళామా ?

వనమయ్య—అబ్బో! ఛ ఛ! నిన్నుండేరంగా! ఇదోటా!

శానయ్య—నన్ను ఆంక్షపెట్టటానికి నువ్వెవడివ్ ?

వనమయ్య—అలాగేమంటే!

శానయ్య—నీసాయం నాకొద్దు.

వనమయ్య—మహాభాగ్యే, అట్లానేకాని.

శానయ్య—ఇంకోసారి వ్యాపారంలో ఎప్పుడూ ఇట్లా అడ్డం గాను దొరకడేం.

వనమయ్య—చిత్తం.

శానయ్య—ఊరికే దయచేయండి.

(అని కర్ర వేస్తాడు. వనమయ్యని కాలుతీసి పెళ్ళాం దగ్గిరకి వచ్చి చెయ్యి పట్టుకోపోతాడు) ఇక చాలుగాని, సంధి చేసుకుందాం.

ఒసే! ఓసి ముల్లా పాపాయి! సైదయ్యో! అటూఇటూ చిల్లంగోర్!

మరకతమ్మ—రాజమిసనం. సంధి చేసుగోవలిసిందే, చావగొట్టుతున్నట్టుగనక!

శానయ్య—దానికేమిటి పోదూ! ఏదీ, చేతులు!

మరకతమ్మ—నేను ఇవ్వను.

శానయ్య—ఇవ్వవ్ ?

మరకమ్మ—ఇవ్వను.

శానయ్య—నా చక్కరబొమ్మా !

మరకమ్మ—అయినాసరే, ఇవ్వను.

శానయ్య—అబ్బ ! రమ్మంటేనూ !

మరకమ్మ—ఒక్కనాటికీ ఇవ్వను.

శానయ్య—ఇయ్యి. ఒకటోసార్, రెండోసార్, ...ఏం ? మూడోసార్......దోబుచ్చి ! (అని కళ్లు చేత్తో మూసుకుంటాడు.)

మరకమ్మ—నేనివ్వను. నాకు కోపంగా ఉండాలనుంది.

శానయ్య—అబ్బ, రద్దూ ! ఆటలో కొరిటిపండు. రా ! రావే !

మరకమ్మ—పోదూ !

శానయ్య—చేతులు ఇమ్మంటూంటే !

మరకమ్మ—నన్ను పెట్టినయాతనకి !

శానయ్య—సరేనే. అంతమట్టుకువస్తే, కోరుతున్నాను. క్షమించు, చెయ్యి ఏదీ !

మరకమ్మ—సరే. క్షమించాను. (తనలో) ఇంతకి ఇంతా ముట్టచెప్పి తీరాలి.

శానయ్య—ఇది ఓలెక్కటే వెఱ్ఱిదాన ! ఇవి స్వల్పాలు. అడపాతడపా కఱ్ఱదెబ్బలు పడుతూంటేనే గాని, జనానికి అన్యోన్యప్రేమ అతిశయించదు. మరివెడతా ! ఈవేళ అడివి

రావత్తూ మనింటో నే ఉంటుంది. (ఎడమకి వెడతాడు.)

మరకమ్మ—(ఎడమ వేపుకే తిరిగిఉండి వెనక్కి నడుస్తుంది. కుడివేపుకి ముఖంపెట్టి వెనక్కి నడుస్తూ చలమయ్య, చింతయ్యలు ఉంటారు. మరకమ్మ వారినితాకి)

మరకమ్మ—క్షమించాలి. ఏదో పరధ్యాసంగాఉన్నాను. ఓ విషయంగురించి తలకాయ బద్దలుకొట్టుగుంటున్నాను.

చలమయ్య—మాగొడవ మాది. మేమూ ఓ విషయం గురించి బుర్రకాయ బద్దలుచేసుగుంటున్నాం. అది రైటైతే, ఎంతేనాఉంది బహుమతీ!

మరకమ్మ—నాకేమన్నా తెలుస్తుందేమో చెబుతారా?

చలమయ్య—చెప్పకేం, వినండి. మీకు తెలియచ్చు కూడాను. మాకు, మాంచి తెలివిగల డాక్టరు కావలి సొచ్చాడు. మా యజమానికూతురికి నోరు పడిపోయింది. వైద్యాలంతా చూడ్డం, మందులన్నీ పొయ్యడం, సూదులెట్టి కొట్టడం అన్నీ అయ్యాయి. జిహ్వా రాలేదు. పెద్దవైద్యాలన్నీ బబ్బున్నాయి గనుక ఏదేనా గోసాయి చిట్కాలవల్ల కుదురుతుందేమో అని చూస్తున్నాం.

మరకమ్మ...(తనలో) మా ఆయనకి బాకీ తీర్చడానికి మంచిఎత్తు దొరికింది. (పైకి) సరిగ్గా అడగవలసిన మనిషినే అడిగారు. ఈ ప్రాంతాన్నే ఒక అద్భుత ప్రజ్ఞగల డాక్టరు ఉన్నారు. వారు ఏ కేసేనాసరే పడతారు.

చలమయ్య—ఎక్కడున్నారో చెప్పి పుణ్యం కట్టుగుందూ!

మరకతమ్మ—ఈపక్క ఊడపెలో వారిప్పుడు విలాసార్థం లీలగా ఫ్రుడకలు కొడుతూంటారు.

చలమయ్య—ఆయన చెల్లికి కూడా వైద్యం చేస్తాడు గావున్నా చింతయ్యా!

చింతయ్య—నుదేశా వున్నా, చలమయ్యా! (మనసులో) అల్లా కొట్టుకుం ఏమన్నా వసనూలికలకో [illegible] ఏమిటన్నా!

మరకతమ్మ—ఆయన చాలా అద్భుతుడు. ఆయనా చక్ర లసాధారణాన్ని, [illegible] త్రం, విస్తృతంగా కూడా ఉంటాయి. అతను అనేకమందికి వేషం వేస్తాడు, అజ్ఞానం నటిస్తాడు. అలాగా జ్ఞానం తెచ్చుకుంటాడు. భూమి తవ్విస్తే [illegible] ఎక్కడో పాతర వేసేసి వచ్చినట్టు [illegible] సరా,

చలమయ్య—గొప్ప [illegible] కీ ఇదే రోగం! ఒక్కొక్కడికి ఒక్కొక్క... [illegible]. [illegible] వెళ్ళడానికి వేషాలు [illegible] వెఱ్ఱికూడా టపాసు పట్టు [illegible] డాలి కాబోలు!

మరకతమ్మ—ఈ మన వెఱ్ఱితనం కే, అది ఏమనుకున్నారు [illegible] కంటె పెద్ద సైజు. ఒక్కొక్కళ్ళప్పుడు మొత్తగా తన్ని తేసేగాని తన వైద్యశ్రద్ధ తనే ఒప్పుగోడు. అతను మరీ వెఱ్ఱితళగా ఉంటే, మీరెన్నడూ కూడా చెరోపాన్ని కర్రాపుచ్చుకుని వారిని సున్నంలోకి ఎముకలేకుండా బాజాయిస్తే గాని, ఆయన మనస్సులో ఉన్నది కక్కడు. ఆయనతో మాకు ఏమన్నా పనుంటే, మేం అంతే చేస్తాంటాం!

చింతయ్య—ఇదేం సరదా, ఎక్కడో చవటకంలాఉన్నాడే!

మరకమ్మ—ఏమో! ఉన్న సంగతే. అసలదా తీరింతరవాత వైద్యంలో మరి పిసుగు!

చలమయ్య—అతని పేరు?

మరకమ్మ—శానయ్య! సల్లటి చొక్కా, తెల్లటిపాగా ఉంటాయి.

చింతయ్య—మొట్టుకి గట్టివాడేనా?

మరకమ్మ—కూరాములు వైద్యాంతా పెడిమిపించి వెళ్లింతరవాత, ఒకానొక్కి శ్మశానానికి ఆనికెళ్లేదారిలో, ఈమన ఎదురుపడి, ఏదో అడుకు, ఒక్కబొట్టు పెడిమిపోసి వేసేసరికి, ఆవిడ లేచి గంతులు వెయ్యడంకూడా మొదలెట్టింది.

చలమయ్య—పీపిడి మొహం ఈజాచ్చ! గట్టివాడే!

మరకమ్మ—ఓపసెన్నంటేన్న ఓ అబ్బాయి గోపరంమీదించి కింద పడి కాళ్ళూ, చేతులూ, నడుమూ, వేళ్ళూ విరుచుకుని ముక్కలయిపోయిన దరిమిలాని ... వెళ్లి ఏదో తైలం మర్దించుదాం అని సీసా తీస్తూంటేగాని, ఆ అబ్బాయి అతుక్కుని మన్మథుడిలా అయిపోయి, ఆడి పాడియాడు.

చలమయ్య—ఏది పిల్లి తగలెయ్యా!

చింతయ్య—వీరు అల్లా అయితే సకల ప్రపంచరోగ నివారకులా?

మరకమ్మ—నిప్పు శేషం.

చింతయ్య—అయితే కావాలి వాడాకు.

మరకమ్మ—అతను పెట్టుకళ వైటుచెయ్యడానికి నేను మీతో

చెప్పింది మరవకండి, వెళ్ళండి.

చలమయ్య—సరేలే. బడితప్రయోగం తప్ప కొండోది అక్కర్లేనప్పుడు మాదే రాజ్యం. సెలవ్ మరి!

[మరకమ్మ కుడివేపుకి నిష్క్రమిస్తుంది. చలమయ్య, చింతయ్యలు ఎడమ వేపుకి నిష్క్రమించాలి] (తెర)

2వ రంగం

(ఎడమనుంచి శానయ్య న, న, న అంటూ రాగం తీస్తూ వచ్చి, గొడ్డలి కింద పడేసి, ముసుగు మీద చెముట తుడుచుగుని, కూర్చుని జేబులోంచి సీసా తియ్యబోతాడు. ఎడమనుంచి వచ్చి, చలమయ్య, చింతయ్యలు కుడివేపుకి నడిచి, పొంచిచూస్తారు.)

శానయ్య—ఈ శ్రమకి ఓచుక్క వడితే గానికిట్టదు (అని నవ్వు మొహంతో, తల పంకిస్తూ, సీసాని ముద్దులు పెట్టుకుంటూ ఉంటాడు. "భడవా, వెధవ వేషా లేస్తావ్, నాదగ్గిరా!" అంటూ సీసాని నవ్వుతూ కోప్పడతాడు)

చలమయ్య—వీడే!

చింతయ్య—మొదటే వీడు తగిలాడు మనకి! నయమే!

చలమయ్య—ఇంకా దగ్గిరికి వెడదాం.

చింతయ్య—అదుగో నల్లచొక్కా, తెల్లపాగా! మూడు మూర్తులా వీడే.

(చింతయ్య వెళ్ళి సాష్టాంగపడతాడు. వాడు సీసాతన్క రిస్తాడేమో అని శానయ్య తన సీసా అవతలవేపున దాచు

గుంటాడు. ఆవేళకొచ్చి చలమయ్య సాష్టాంగపడతాడు. శానయ్య సీసా కోటులో దాచుకుంటాడు.)

చలమయ్య—మీ పేరు శానయ్యగారు కాదండీ?

శానయ్య—ఏమంటావ్ (అని లేస్తాడు.)

చలమయ్య—మీ పేరు శానయ్యగారేనా అని.

శానయ్య—(వాళ్ళ ముఖాలు పరకాయించి) అవనూ అవును, కానూ కాదు. అతనితో మీ కేం పనో దాన్ని బట్టి ఉంటుంది.

చలమయ్య—అతనికి మేం గొప్ప ఉపకారం చెయ్యాలి.

శానయ్య—అల్లా అయితే, నేను శానయ్యని.

చలమయ్య—మిమ్మల్ని కలుసుకోడంవల్ల నేను సుదినం. మాకు కొంచెం సాయం కావలిసి వచ్చాం. మీ దగ్గిరికి వస్తే పని జరుగుతుందని విన్నాం.

శానయ్య—ప్రస్తుతం నాది కట్టెలవ్యాపారం! స్వల్పం! కట్టెలతో సంబంధించింది ఏదేనా అయితే చూస్తాను.

చలమయ్య—కేమను కూర్చోండి.

చింతయ్య—సావకాశంగా దయచెయ్యండి.

శానయ్య—ఏమిపెళ్ళనూర్చాడ! (కూర్చుంటాడు.)

చలమయ్య—మేం మీ దగ్గిరికి రావడంలో ఆశ్చర్యం లేదు. జ్ఞానం దగ్గిరికి ప్రపంచం పరుగెడుతుంది. మీ అఖండప్రజ్ఞ గురించి మాకు తెలిసింది.

శానయ్య—ఏదేనా సరే, పేళ్ళు వెయ్యడంలో నాఅంత

ముండా నామోసేడండి. దానికేం ఎందుకు!

చలమయ్య—ఆమాట కానండి, బాబూ.

శానయ్య—నేను ఒళ్లు దాచుకోను, నేనుచేసినపని అందరికీ నచ్చుతుంది.

చలమయ్య—మేం అంటుకుగాదు వస్తా (అనిచింతయ్యకేసి చూస్తాడు)

శానయ్య—పైగా నేను పట్టు పాపాలు కిస్తాను.

చలమయ్య—కక ఆమాట అనకండి.

శానయ్య—ఏమనేరండి. నేను అంతేకి పన్నెండు అమ్మాను..

చలమయ్య—మాకూ పరిస్థితులు తెలుసు.

శానయ్య—మీకు పరిస్థితులు తెలిస్తే నూగ్రం! నేను ఇచ్చే ధర ఇంతే.

చలమయ్య—బాబుగారు పరిహాసాలు ఆడుతున్నారు.

శానయ్య—పరిహాసాలా? నేను ఒమ్మిడి తగ్గితే అమ్మానే అన్నాను.

చలమయ్య—విషయం తప్పించి మాట్లాడటం.

శానయ్య—కావలిస్తే మరోచోట కొనుక్కోండి. ఎక్కడ చూసినా కరువేగా, ఇప్పుడు!

చలమయ్య—మహాప్రభూ! అప్రసంగించాను.

శానయ్య—ఆఖరికి రోఖీ తక్కువయినా సరే, నా కష్టాలు నేను భరిస్తే అమ్మాను (అని కోప్పడతాడు.)

చలమయ్య—ఏడిశారుగాని చెబుదురూ!

శానయ్య—పంతా ఇచ్చి తీరాలంసే. నాదేమీ దోపిడీ బేరం కాదు.

చలమయ్య—ఎంతైనా [illegible], అనుకుంటూ [illegible]! [illegible] [illegible], ఎంత ప్రజ్ఞ, [illegible] వైద్యం, ఎంత [illegible]! అంతా మూలు [illegible] చేస్తున్నారు.

శానయ్య—(పక్కలో) పీడకి మతిరేగు.

చలమయ్య—మాకేం దాచకండి.

శానయ్య—పవిత్రా అనీ!

చింతయ్య—ఈ నాటకాయింపు ఇక్కడ సాగదు. మాకు తెలిసింది సంగతి.

శానయ్య—నే నెవ రనుకుంటున్నార్రా, పిచ్చివాళ్లల్లారా!

చలమయ్య—మీరు మహా గొప్ప వైద్యశిఖామణులు!

శానయ్య—ఛీ, పొండి. నేను వెనకా వైద్యుణ్ణికాను, ఇప్పుడూ కాదు.

చలమయ్య—(పక్కవాడితో) అనుకోలేదూ పిడిపైత్యకళ! (పైకి) సత్యం కప్పెట్టకండి బాబూ గ్రంథం చాలామట్టుకి వెడుతుంది.

శానయ్య—చాలామట్టుకి అంటే ?

చలమయ్య—మాకే విచారం వేసేస్తున్న మేంచేసిందాకా.

శానయ్య—మీరాసన్న మీరు చెప్పేదేండి ఒట్టు. నేను వైద్యుణ్ణికాను. నాకు వైద్యం అంటే తెలియదు.

చలమయ్య—(పక్కవాడితో) పిడికి ఓ మోతాదు ఇవ్వాలి.

(పైకి) ఆఖరుసారి అడుగుతున్నాం. ఉన్నసంగతి అనెయ్యండి.

శానయ్య—అయ్యలారా, వెయ్యేల? నేను వైద్యుణ్ణి కాను.

చలమయ్య—కావూ?

శానయ్య—కాను.

చింతయ్య—వైద్యుడివే కావూ?

శానయ్య—కానయ్యా, మహాప్రభూ!

చలమయ్య—సరే, నీ రాతంతే.

(వాళ్ళిద్దరూ కర్రలుచ్చుగుని అతణ్ణి బజాయిస్తారు.)

శానయ్య—అబ్బా అయితే సరేరా, మీ మొహాలు మండా, ఆగండిరా! వైద్యుణ్ణే!

చలమయ్య—మా చేత ఎందు కింత దౌర్జన్యం చేయించడం?

శానయ్య—అయితేనూ, మీరిద్దరూ కూడా వెర్రి పీనుగులులా ఉన్నారేం? నేను వైద్యుణ్ణి అంటారేం.

చింతయ్య—మళ్ళీ మొదటికొచ్చావు? వైద్యునివి కావు?

శానయ్య—వైద్యుణ్ణేమిటి మీ పిండాకుడు!

(వాళ్లు మళ్ళీ బాత్తారు)

ఆగండి, బాబులారా ఆగండి. మీకోరిక ప్రకారం, నేను వైద్యుణ్ణి, అస్త్రవైద్యుణ్ణి, శస్త్రవైద్యుణ్ణి, ఇంకా కావలిస్తే భూతవైద్యుణ్ణి, మీ చిత్తం! బుర్రచితక పొడుస్తుంటే ఎందుకేనా ఒప్పుకోవాలి.

చలమయ్య—తమరిప్పుడు ప్రజల్లో పడ్డందుకు ఆనంద మవుతోంది.

శానయ్య—మీరారు నన్ను క్షమించాలి.

చింతయ్య—మిమ్మల్ని మేం చావగొట్టినందుకు ఏమీ అనుకోకండి.

శానయ్య—సరే గాని, నేను వైద్యుణ్ణే? సందేహం లేదంటారా?

చింతయ్య—నిజమేనండీ.

శానయ్య—నిజంగా?

చలమయ్య—ముమ్మాటికీ.

శానయ్య—నాకే తెలియదే?

చలమయ్య—మీ అంత వైద్యుడు భూమిమీద లేడు. ఆకాశంలో మనుష్యులే లేరు.

శానయ్య—ఆహాహా!

చింతయ్య—మీరు చెప్పిన్ని రోగాలూ కుదిర్చారు!

శానయ్య—(నవ్వుతూ) ఓరి నాయిల్లు బంగారం గానూ!

చలమయ్య—ఈ మధ్య ఒక ఆవిడ చచ్చిపోయిన ఆరు గంటలకి స్మశానానికి తీసికెళుతూంటే ఆవిడ పెదిమిమీద ఒక్క చుక్క వేసి లేవదీశారు.

శానయ్య—(ముక్కుమీద వేలుతో) ఓరి నే చచ్చిపోనూ!

చింతయ్య—పన్నెండేళ్ళ పిల్లవాడు గోపురం మీంచి పడి ఒళ్ళంతా పొడుం పొడుంకాగా, తైలంరాచి వాడి శరీరం అతికేశారు.

శానయ్య—ఓరి నన్ను పాతెయ్యా!

చలమయ్య—ఏకపాత్రోరండి. మీరు మెచ్చలేనంత ధనం మీకొస్తుంది.

శానయ్య—నాకు కాలుసేసంతానా?

చలమయ్య—ఓ.

శానయ్య—అల్లా అయితే నేను గొప్పవాణ్ణవుతాన్లే! (కొంచెం నిదానించి, చూపుడువేలు ఝాడించి టపాగుప్పించి) ఇదంతా లోగడ మరిచాను. ఇప్పుడిప్పుడు స్మరణకి వస్తోంది. ఏం జెయ్యాలి ఇప్పుడు? ఎక్కడకు వెళ్లాలి?

చలమయ్య—మాతో వస్తేసరి, మేమే లాక్కెడతాం. ఓ అమ్మాయికి మాటపోయిందె. ఆపిల్ణి చూడాలి.

శానయ్య—నాకర్మం కాలా, నాకాగాడవ తెలిదుదే!

చలమయ్య—(పక్కవాడితో) వీడికి శాస్త చమత్కరిస్తూండడం ఇష్టం (పైకి) రండిస్వామీ!

శానయ్య—వైద్యుడికిమస్తాయి లేందే?

చలమయ్య—మేం ఇస్తాం నడవండి!

(అంతా కుడివేపుకి నిష్క్రమిస్తారు. శానయ్య దర్జాగా, పెద్దపెద్ద అంగలతో, చేతులు ఊగేస్తూ, నిదానంగా ముందు నడుస్తాడు)

3వ రంగం

(జాలయ్య ఇల్లు. జాలయ్య ఇటూ అటూ తిరుగుతూ ఉంటాడు. కుడివేపునించి చలమయ్య చింతయ్యలు ధూకుడుగా వస్తారు)

చలమయ్య—అమ్మయ్య, [illegible]ంగా [illegible] డాక్టరుగారు వస్తున్నారు. [illegible] కంతగొప్పవారు [illegible]

చింతయ్య—కనుక డాక్టర్ల కి బల్లలు [illegible]డు. ఇతరం చెప్పినా నాన్నే చేస్తారు.

చలమయ్య—మరేమండి, కానైతే, ఇంగానికి కొద్దిగా వైత్యశాస్త్రం కష్టం.

చింతయ్య—అదో టీనగా, పైగా, ఆయన అప్పుడప్పుడు చిన్న చిన్న చమత్కారాలు చూపిస్తారు. అవి చూపించినప్పుడు ఆయన తలకాయలో ఏదో సీల కాస్త వదులైందా అనిపిస్తుంది.

చలమయ్య—అవి పైమాటలుగాని, పునాది కట్టుదిట్టం ఆయనకి విశేషంగా ఉంటుండి. అదుగో, వచ్చారు.

(శాంతయ్య కులీనవేషంతో చకీవిగా వస్తారు.)

చలమయ్య—రండి, ఇదే జాలయ్యగారి గృహం. వీరిదే. వీరిమార్గాయికే సుస్తీ!

జాలయ్య—రండి, రండి, చాలా ఇబ్బందులో ఉన్నాం.

శాంతయ్య—మాకు తెలుసును. తమరు లోగడ అనేక వైద్యాలు చేయిస్తుకూడా నారు...

జాలయ్య—నిజం. తమరు నాతో నేనా మాటాడుతూంటా?

శాంతయ్య—అవును.

జాలయ్య—నేను వైద్యుణ్ణి కాను.

శానయ్య—మీరు వైద్యులు కారూ ?

జాలయ్య—ఒట్టండీ, కాను.

శానయ్య—నిజంగా ?

జాలయ్య—నిజంగానే.

[శానయ్య, చిత్రపు చూపుతో జాలయ్యను చావగొడతాడు]

జాలయ్య—ఏం మొహం తగలెయ్యా! ఇల్లా కొడతాడేం ?

శానయ్య—ఇప్పుడు వైద్యుడివేనా ? ఒప్పుకో వయ్యా, స్వామీ! నామమాత్రం అంతకంటె ఎక్కువ పట్టా ఏమి వడిసింది ?

జాలయ్య—(చలమయ్యతో) ఎక్కడో కజ్జాకోరు ఘటాన్ని కొట్టుకొచ్చావేమిరా ?

చలమయ్య—వారికి కొద్దిగా పైత్యాలు ఉన్న సంగతి తమతో ఇప్పుడే మనవిచేశాను.

జాలయ్య—నాకు తిక్కేసు గొచ్చిందంటే పరిగెట్టాలి, వీడూ వీడిపైత్యమూను.

చింతయ్య—సర్వాలెండండి. వారు ఈ రీతిగానే చమత్కరిస్తూంటారు.

జాలయ్య—ఇదా చమత్కారం ? వీడి మొహంలా ఉంది.

శానయ్య—అయ్యా నేను తమ యెడల మరీ చనువు చూపినందుకు క్షమాపణ కోరుకుంటున్నాను.

జాలయ్య—చిత్తం తమ విధేయుణ్ణి.

శానయ్య—నాకు చాలా విచారం వేస్తోంది...

జాలయ్య—ఫర్వాలేదు లెండి.

శానయ్య—ఎందుకంటే ! తమరిన్ని చావగొట్టిన గౌరవం నాకు వచ్చినందుకు.

జాలయ్య—ప్రాణాపాయం లేదు. దానికేంగాని, మా అమ్మాయికి సుస్తీగాఉంది.

శా—మీ అమ్మాయికి సుస్తీగా ఉన్నందుకు నేనెంతో ఆనందిస్తున్నాను. ఎందుకంటే ఆమెను నేను సేవించడానికి వీలు దొరికింది గదా అని. ఆకృతి గానే మీ యింటిల్లపాదికీ కూడా చాలా సుస్తీగాఉండి ఉంటే నేను మరికసేవ చెయ్యవచ్చు గదా అని మరీఆనందించేవాణ్ణి.

జాలయ్య—ఇంత గౌరవానికి నేను అర్హుణ్ణి.

శానయ్య—అయితే మీ అమ్మాయి పేరు ?

జాలయ్య—లలిత.

శానయ్య—పిలవండి

(జాలయ్య ఎడమ వేపుకు వెళ్ళిపోతాడు. వచ్చి సంజ్ఞ చేస్తాడు. వెనకాతే లలిత వస్తుంది.)

శానయ్య—ఈవిడకేనా, మూగ ?

జాలయ్య—మరేనండీ. పిల్లకి నయంకాకపోతే, నేను ఎంతో [illegible] పడాలి. ఏం ఖర్మ

శానయ్య—అబ్బే, పోతేనేల్లా ? పోవడానికి వీలేదీ ? వైద్యుణ్ణొచ్చి మందివ్వందే పోకూడదే మరీ !

జాలయ్య—[illegible] తెండిరా, చూస్తారేం ? తెచ్చివేసి

[illegible]

(ముసాను కుర్చీలువేసి వాళ్లు వెళతారు.)

జ్ఞానయ్య—(కాంపౌండులో లలితకి [illegible] చూపిస్తూని) [illegible] ఈ అనేది కొంచెం బాగానే చెప్పొచ్చునని!

లలిత—(నవ్వు ఆపుకుని)

జ్ఞానయ్య—ఏమిటి నిస్సహాయంగా మూర్ఖురాలిలా వినబడుతోందే! మూర్ఖాలకి [illegible] రాతవై [illegible]. నువ్వు వచ్చిన మూడేళ్లలో చెముడు ఉండదని మా నమ్మకం.

జాలయ్య—ఏమైతేం; నొట్టుకి పిల్లవాడికి [illegible] తెప్పించాను.

జ్ఞానయ్య—నువ్వు వినండి. వైద్యుడు రోగిని పట్టించడం కంటే [illegible]. (లలితతో) నువ్వు ఏమిటమ్మా? అసలేమిటి? నీకు కలిగే బాధయొక్క స్వభావం ఏమిటి?

లలిత—(నోటికేసి, గొంతుకేసి, వేళ్లతో చూపిస్తూ చేతులు ఆడిస్తూ) హా, హీ, హు, హాయ్యి, యుం

జ్ఞానయ్య—ఏమిటి నువ్వు చెప్పే?

లలిత—హా, హీ, హూ, హాయ్యి, యుం

జ్ఞానయ్య—అంటే?

లలిత—హా, హీ, యు, యుం

జ్ఞానయ్య—(ఆమెన్ని అనుకరిస్తూ) "హా, హీ, యుం యుం" అనా? పైశాచికభాష వొచ్చిన ముండావాణ్ణి నాకే తెలియడం లేదు, ఏమిటమ్మా ఈ భాషా?

జాలయ్య—ఇదేనండి క్షీరకొరివి రోగం. ఇది అమాంతంగా మూగదై ఊరుకుంది. కారణం తెలియ కొచ్చింది. అంతఃచేత చెప్పుకోలేకున్న నాల్కి కూడా ఆగి పోయింది.

శాస్త్రయ్య—ఎందుచేత ?

జాలయ్య—ఏం చెప్పనూ? కర్మసూత్రం. ఇది ఓక్క కాపాలంది. వాడికి సెంటు భూమిలేదు, కొల్వైడీ నిలవలేదు, చిల్లిపెత్తు ఎందుకు లేదు. అది మానేశాను. మానేసి ఇంకో గొప్పింటి నవాబుగాడి సంబంధం స్థిరం చేశాను. ఆ కోపంగు ఈ మూగతనం నాకొద్దని కూర్చున్నారు.

శాస్త్రయ్య—తక్కువేం ఎవరు, పిల్లాం మూగ కాకూడదు కోరుకుందాం! మా ఆవిడకి ఈ రోగం వస్తే బతికిపోదును. అది సరిగా జరిగితే యుగం తిరిగినా మా ఆవిడకి మందువెయ్యక పోయి ఉందును.

జాలయ్య—మీరు ఇది ఎల్లా నమ్ముతారు.

శాస్త్రయ్య—(చప్పరించి, చిటికేసి) ఆఁ, వద్దండి. అయితే ఈ అమ్మాయికి చాలా జబ్బుగా ఉంటుందా ఏమిటి ఈ రోగంవల్ల ?

జాలయ్య—ఉంటుందండి.

శాస్త్రయ్య—ఉంటుందా, ఉంటే మరీ మంచిది. ఈ పిల్ల విస్తారం నెప్పిగా బాధపడుతూంటుందా ?

జాలయ్య—విస్తారమేనండి.

శాస్త్ర్యుల్లు—అదీ మంచి లక్షణమే (లలిత కేసి తిరిగి) ఏదమ్మా చెయ్యి! (చెయ్యి చూసి కనుబొమ్మలు ఎగరేసి, తల పంకించి, నూరిసి) అల్లా చెప్పూ! ఇదిగో నాడిలో స్పష్టంగా ఉంది, ఈ పిల్ల మూగది! మూగనాడి ఠక్, ఠక్ మని కొట్టుకుంటూందేనే!

జాలయ్య—సరేనండి. అదేనండి దీనిబాధ. మీరు చూస్తూనే కనిపెట్టారు.

శాస్త్ర్యుల్లు—ఏమనుకుంటున్నారు మన తడాఖా! మా వంటి గొప్ప వైద్యులం చూస్తూనే పోల్చుస్తాం. మరో చవట డాక్టరైతే లేనిపోని రోగాలపేర్లు లక్షచెప్పి, అవన్నీ వచ్చి వంట్లో చిక్కడ్డాయంటారు. మేం ఆదిగించి ఘంటాపథంగా అనేదేమిటా అంటే, ఈ పిల్ల మూగది!

జాలయ్య—ఆ మాట నిజమే గాని, అయ్యా నాకు తెలియకడుగుతున్నాను! మూగతనం ఎంచేత వస్తుందంటారు!

శాస్త్ర్యుల్లు—అబ్బే, అందులో ఏముంది! మాటలు పోవడం వల్లే!

జాలయ్య—అంతే అంటారా! అయితే ఈ మాటలు పోతూండడానికి కారణం ఏమిటంటారు?

శాస్త్ర్యుల్లు—ఈ విషయంలో మా వైద్య గ్రంథ కర్తల అభిప్రాయం ఏమిటంటే, నాలికయొక్క చలనానికి ఏదో అడ్డు కలగడంవల్లనే అని.

జాలయ్య—నాలికయొక్క చలనానికి అడ్డు ఎందువల్ల

కటగుతుందీ ?

శానయ్య—కాళిదాసు ఏమన్నాడంటే గీర్ని గుఱించీ! (ఆగి సకిలించి) అద్భుతంగా బోలెడన్నాడు.

జాలయ్య—ఔను

శానయ్య—అబ్బో! వాడొక్కడండీ! జగత్తుకి సరిపడ్డ బుఱ్ఱ.

జాలయ్య—నిశ్చయంగా.

శానయ్య—ఇంతా అంతా కాదు. అఖండుడు. సరే మన విషయంలోకి వత్తాం. నాలిక యొక్క చలనానికి ఎందుకు అడ్డు తిగుల్తుందీ అంటే, సకల రోగ కారణ ప్రదేశ...అల్లా చూస్తారేం ? మీకు సంస్కృతం వచ్చునా ?

జాలయ్య—ఒక్క ముక్క రాదండీ

శానయ్య—(అమాంతంగా లేచి) సంస్కృతమే రాదూ?

జాలయ్య—రాదు నాయనా.

శానయ్య—(కదంబం ఛీ! సకలరోగ కారణ ప్రదేశ జనిత......కారణం జాగ్రత్తగా వినండి.

జాలయ్య—చిత్తం.

శానయ్య—వాయు— "వాయు" అంటే మా వైద్యంలో తెలుసునా ? "దుర్గంధ భూయిష్ఠవాయు" అన్న మాట. సకల......దుర్గంధ భూయిష్ఠవాయు నిశ్వాసతుందిల విష రసంబులచే......

జాలయ్య—సంస్కృతం రాకపోవడం ఎంత ప్రాబల్యంబండీ!

శానయ్య—సదరు వాయువులు ఎడమవైపున నున్న పైత్యకోశము మీదుగా, కుడివైపున ఉండే గుండెకాయను దాటిపోవును. ఆ రసంబులచే ఏర్పడు ఒకానొక తెగులుచే !!! నాలుకయొక్క చలనము అడ్డును. !!! ఇదీ కారణం! తెలిసిందా?

జాలయ్య—ఇంతకంటె ఎవరు చెప్పగలరు కాని, గుండెకాయ కుడివేపనీ, పైత్యకోశం ఎడమ అనీ తమరు సెలవిచ్చినచోట బోధపడలేదు. మీరు ఓచోటవి ఓచోటకి పిరాయించారు.

శానయ్య—మీరు చెప్పేది పూర్వ వైద్యం. మాది పరవైద్యం. మేం అంతా మార్చేశాం. కావలిస్తే దాఖలా చూపిస్తాం.

జాలయ్య—నేను ఎరగనండి, క్షమించాలి.

శానయ్య—పోనీ అల్లాగే క్షమించాను. ఈ సంగతులు మాకు మల్లే ఎల్లా తెలుస్తాయి పాపం మీకు!

జాలయ్య—అయితే దీనికి ఏంచెయ్యాలి?

శానయ్య—మందువాటా?

జాలయ్య—నా అభిప్రాయం ఏమిటంటే వెళ్ళి ముసుగు పెట్టుకుని పడుకోమనండి. ఇక పథ్యం—రొట్టె బ్రాందీలో నానేసి ఇవ్వండి.

జాలయ్య—అదెందుకూ!

శానయ్య—ఎందుకంటే, వాటి సమ్మేళనంలో వాక్కు జారీ అయ్యే లక్షణం ఉంది.

జాలయ్య—నిజమేనండోయ్! ఎవర్రా! చలమయ్యా! రొట్టి నానెయ్యించు.

శానయ్య—చిత్తం. సాయంత్రం మళ్ళీవచ్చి చూస్తానండి.

జాలయ్య—ఒస్తున్నా. ఒక్కక్షణం ఉండండి. (అని పిల్లకి సంజ్ఞచేసి లోపలికి తీసిగెళ్ళి వస్తాడు.)

శానయ్య—ఇక నాకు సెలవండి.

జాలయ్య—ఉండండి మరీ.

శానయ్య—ఎందుకండోయ్?

జాలయ్య—ఏదో ఒక్కతృణం ఫీజు.

శానయ్య—(చెయిపడుతూనే) పుచ్చుకోడం నాకు ఎల్లానో ఉంటుంది.

జాలయ్య—అహాఁ

శానయ్య—వద్దండి!

జాలయ్య—ఉఁహూఁ, చెప్తాంటేనూ!

శానయ్య—ఛఛా!

జాలయ్య—బతిమాల్తాంటే, ఏమిటండి!

శానయ్య—ఊరికే అంటున్నారు.

జాలయ్య—ఇదిగోనండీ? ఊరికే ఏమిటీ?

శానయ్య—ఏమోనండీ.

జాలయ్య—అహాఁ

శానయ్య—నాకు డబ్బు కాపీర్ణం లేదండి.

జాలయ్య—నాకు తెలియదూ! పడుపుహూ!

శానయ్య—(పుచ్చుకుని) ఇందులో దొంగనోట్లూ ఏవీ లేకుండా అన్నీ మారేవేనా, వెనక వేపున సంతకం చేసి ఇవ్వండి.

జాలయ్య—ఎంతమాటా! (అని ఎడమ వేపుకి వెళ్ళిపోతాడు)

శానయ్య—ఇందులో బాగానే కిట్టేటట్టుంది. అయితే ఒకటీ, ఒక వేళగనక మనం...ఏది...

(కుడివేపునించి కాశీ వస్తాడు)

కాశీ—అయ్యా, తమ దర్శనం కోసం నిరీక్షిస్తున్నాను. తమరు నాకు కొంతసాయం కటాక్షించాలి.

శానయ్య—(దగ్గిరికి రమ్మని సంజ్ఞచేసి నాడిచూసి) నీ నాడి జోత్తిగా పాడుగా ఉంది.

కాశీ—నా కేమీ సుస్తీగా లేదే? అందుకు కాదు నేవచ్చింది.

శానయ్య—నీకు సుస్తీగా లేకపోతే, ఆమాట నాతో ముందే చెప్పి తగులడకపోయావ్, డెయ్యంలాగ?

కాశీ—మీతోడండి. సుస్తీలేదు. ఇంకోపనిమీదవచ్చాను. నాపేరు కాశీ అంటారు. ఇప్పుడు మీరు చూసొచ్చిన లలితమీద నాకు మోహం. ముసిలాడికి గుండెల్లేవండి. నేనువాళ్ళ మ్మాయిని చూడకుండా కట్టుదిట్టంచేశాడు. ఓపన్నాగంలో గనక మీరు నాకు ఆసరాయిస్తే నాకు సౌఖ్యం ఒళ్లో పడుతుంది.

శానయ్య—(కోపం నటిస్తూ) నీ మోహావ్యవహారాల్లో దింపి నాడాక్టరుపరువు కాదా తగలేసుగోనా? ఛీ!

కాశీ—బాబూ, గోల చెయ్యకండి. (అని దిక్కులు చూస్తాడు.)

శానయ్య—నేను గోల చేస్తానయ్యా! ఏం జేస్తావ్, అతి గడుసు వేషాలూ నువ్వూనూ!

కాశీ—శాంతం శాంతించండి!

శానయ్య—బుద్ధి లేకుండా బయలు దేరి...

కాశీ—నీకు దణ్ణమయ్యా!

శానయ్య—ఆడిన ఆటల్లా నీడిదగ్గిర సాగుతుందనుకున్నావు గాని నువ్వూ!

కాశీ—(డబ్బుసంచీ తీస్తాడు) అయ్యా!

శానయ్య—యథాశక్తి నీకు సాయం చెయ్యమనా నువ్వనేది? అల్లా అర్థమయేటట్టు చెప్పరాదూ?(డబ్బుపుచ్చుకుని) నీమాట కాదు నేనంటా, నీకేం నిక్షేపరాయిడివి. నీకు చేసిన సాయమే సాయంకాని, ఈప్రపంచంలో జనంమీద పట్టిపుణ్యానికి అపోహలుపడే డబక్కు రాయిళ్లు చాలా ఉన్నారు. నే ఇందాకణ్ణించీ కోప్పడ్డది వాళ్లని కాని నిన్ను కాదు.

కాశీ—నే నింత చొరవ మీ దగ్గిర చూపించి నందుకు క్షమించాలి.

శానయ్య—దానికేం గాని ఏమిటి సంగతి?

కాశీ—ఏమీ లేదు. ఆపిల్ల ఉందే లలిత! ఆ అమ్మాయికి మూగా లేదు, వల్లకాడూ లేదు. తనకు నచ్చని పెళ్లి చేస్తారేమో అని గమ్మత్తు చేస్తోంది. మనం ఇద్దరం 'ఓచోటుంటే ఎవరేనా చూసి అనుమానపడతారు. నడుస్తూ చెబుతాను

రండి, మీరు నాకు చెయ్యవలసిన ఉపకారం!

శానయ్య—అల్లానే, నీ మోహచక్రంలోకి నన్ను లాగేశావు. నావైద్యం ఈమాటు పూర్తిగా ప్రయోగిస్తాను. ఆ అమ్మాయి నీకు అయిపోవాలి. లేకపోతే ఆ అమ్మాయి పనేనా అయిపోవాలి. నడూమరి.

(ఇద్దరూ కుడివేపుకి నెడతారు)

రంగం-4.

(ఎడమవేపునుంచి జాలయ్య వస్తాడు.)

జాలయ్య—ఆ వైద్యుడుమీనుగు తుపాకికి అందకుండా పోయాడు. రోగం చూడొస్తే ముదిరింది. నవ్వు నడుస్తానంటాన్. నిమ్మళంగా రా! నడవేలేవే అంటే వినవాయిరి!

(అని వెనక్కి తిరుగుతాడు. లలిత వచ్చి ఒక అంగవేసి కింద పడిపోతుంది. సభవారికేసి తలకాయను పడేటట్టు నడాలి)

జాలయ్య—నే చెప్పలా? వద్దంటే కాస్త నా గిణ్యత ఉంచాలా? ఇప్పుడు ఏ గోతులో దిగను?

[కుడివేపునించి శానయ్య, కాశీ (కంపౌండరు వేషంలో) వస్తారు.]

జాలయ్య—మీకోసమే నేను ఇదవుతూంటా!

శానయ్య—నేను తోటలో ఆకుకుంటున్నాను లెండి...అమ్మాయి ఎల్లా ఉన్నట్టు?

జాలయ్య—మీ మందుతో అసలు చెడి మరీ పాడుగా ఉంది.

శానయ్య—ఇంకేం! బాగుపడబోయేటప్పుడు స్థితి అల్లానే ఉంటుంది.

జాలయ్య— కాని ఈలోపల అంతా చల్లారేటట్టుంది.

శానయ్య—భయంలేదు. నాదగ్గిర సర్వోన్ని జయించే కుప్పెలున్నాయి. ఈ అమ్మాయి మృత్యుముఖాన్ని ఎప్పుడు పడుతుందా, నేను నా అపూర్వౌషధాలు ఎప్పుడు వాడదామా అని చూస్తున్నాను.

జాలయ్య—(కాశీకేసి చూసి) ఈయన కేంపని ?

శానయ్య—పేరు మాదగ్గిర కంపౌండరు.

జాలయ్య—ఏమిటీ ?

శానయ్య— మాదగ్గిరా...

జాలయ్య—ఊఁ

శానయ్య—మందులు తయారుచేసి యిచ్చే కంపౌండరు !

జాలయ్య—అదా. కంపౌండరా ?

శానయ్య—సరే, మీ అమ్మాయిని గురించి తనిఖీచేశాను.

సరేగాని, కంపౌండరుగారు, మీరు వెళ్ళి ఆ అమ్మాయి నాడి చూడండి. స్థితిగతులు గురించి నేను తరవాత మిమ్మల్ని అడిగినప్పుడు చెబుదురుగాని !

(కాశీ లలిత దగ్గిరికి వెడతాడు. పక్కని మోకరిస్తాడు. శానయ్య జాలయ్యని కుడిపక్కకి తీసికెళ్ళి, ఆపక్కకే అతని చేత మొహం పెట్టించి, తను ఎడమకి తిరిగి ఉంటాడు. జాలయ్య వెనక్కి తిరిగి చూడడానికి యత్నించినప్పుడు, చెయ్యి అడ్డెట్టి

అతడు పెడ తిప్పడానికి వీలులేకుండా చేస్తాడు. ఈరీతిగా మాట్లాడుతాడు)

శా—అయ్యా, వైద్యప్రపంచంలో "మొగాళ్ళకి రోగం కుదర్చడంకంటె ఆడాళ్ళకి రోగం కుదర్చడం తేలికేనా ?" అనే ప్రశ్న చిరకాలంనించి ఉంది. ఈవిషయం జాగ్రత్తగా వినండి, కొందరు అవు నన్నారు, కొందరు కాదన్నారు. నేను మాత్రం అవునూ, కాదూ రెండూ కూడా అన్నాను.

జాలయ్య—అంటే.

శానయ్య—స్త్రీలయొక్క సహజతత్వంలో ఉండే తామస రజోగుణ వైషమ్యంవల్ల వారి భౌతిక క్షేమ ఆత్మ శక్తిని జయిస్తుంది. అంచేత అభిప్రాయాల్లో భేదాలు...

లలిత—(కాశీతో) నామనస్సు నేను ఎన్నటికీ మార్చుకోను.

జాలయ్య—మా అమ్మాయి మాట్లాడుతోంది ! ఓరి దేవు తక్కులమంటూ ! మంచెంతగొప్పదో ! బలేవైద్యుడివయ్యా ! ఈ అద్భుత వైద్యం మీరు చేసినందుకు మీకు ఎంత ఋణ పడ్డానండీ, ఎల్లా నేను ఋణం తీర్చుకోవడం ?

శానయ్య—(టోపీ తీసి విసురుగుంటూ, ఇటూ అటూ పచారుచేస్తూ) అయ్యా, నిజంగా, ఈరోగం గురించి మాచెడ్డ తిప్పలు పడ్డానండీ !

లలిత—అవును నాన్నా, మాట వచ్చింది. అందుకనే చెబుతున్నాను. నాకు కాశీ తప్ప మరోడు వద్దు. ఆ వరహాలు గాడు అసలు వద్దూ !

జాలయ్య—మరి ?

లలిత—నేను నిశ్చయించుకుంటే అంతే. తిరుగులేదు.

జాలయ్య—ఏమిటీ !

లలిత—గొప్ప నవాబులు నవ్వు లక్ష చెప్పు. అవన్నీ వ్యర్థం.

జాలయ్య—ఒకవేళ ?

లలిత—నాకు నచ్చనివాణ్ణి నేను కట్టుకోవాలని తండ్రి చెబితే మాత్రం ! ఆమాట కోసేయ్యవలసిందే ! నీ ప్రయత్నం కల్లవార్తే. నిర్బంధానికి నా మనస్సు లొంగదు.

జాలయ్య—కాదూ !

లలిత—లేకపోతే సన్యసిస్తాను.

జాలయ్య—అయితే?

లలిత—(పెద్ద కేకలేస్తూ) అయితేలేదు, గియితేలేదు, లాభంలేదు. నాక్కూ. దండం. నాయిష్టం ! అంతే.

జాలయ్య—ఆఁ, ఆఁ, ఏమిటా వాగ్ధోరణి ! కొట్టుకుపోయేటట్టున్నాం మేం అంతా ! (శానయ్యతో) మహానుభావా, దీన్ని మళ్ళీ వెనకటి మూగదాన్ని చేసేద్దురూ !

శానయ్య—అది నా తరంగాదు. కాని మీమాట కొట్టెయ్యకూడదు గనక, మీకు చెముడు రావడానికి మంచి మందు ఇవ్వగలను.

జాలయ్య—సంతోషించాం. (లలితతో) నీకు తెలుసునా, సాయంత్రమే నిన్ను,

లలిత—ఊఁ, నీమాటలవల్ల నేను తిరగను!

జాలయ్య—ఈసాయంత్రమే, నిన్ను వరహాలుకిచ్చి ముడెట్టేది (వెళ్ళబోతాడు)

లలిత—ఆ. ఆ తరంటె పెండ్రాళ్లే మృత్యువుని పెళ్లాడతా.

శానయ్య—ఆగండి. వెళ్లిపోకండి. ఈవ్యాపారంలో కూడా మాకు తరుణం ఇవ్వాలి, ఈరోగమూ నాకు తెలుసు, అందుకు మందూ ఉంది.

జాలయ్య—అయితే మీరు మానసికరోగాలు కూడా లాగేస్తారా ఏమిటి?

శానయ్య—ఒక్కదెబ్బని. అన్నింటికీ ఉన్నాయి నాదగ్గిర మందులు. ఈ రోగానికి మందెయ్యడం మరేవరూకాదు మా కంపౌండరే.

(కాశీతో) మాటయ్యా! ఈ అమ్మాయికి కాశీ మీద ప్రేమ. తండ్రిగారికి ఆ సంగతి పడదు. రసాలు ఇక తీవ్రం అవుతాయి. కాలయాపన పనికిరాదు నాకు ఒకటే మందు తోస్తోంది. ఒక అవున్సు పలాయన ద్రావకం మోతాదులో, శాస్త్రంత కళ్యాణమాత్ర కూడా మిళాయించెయ్యి. ఆ మోతాదు పుచ్చుకోడానికి ఆ అమ్మాయి పేచీపెడుతుంది. ఈ విషయంలో ప్రవీణుడివేగా! అందుచేత ఆ అమ్మాయిచేత ఎల్లానో ఒప్పించి పనిజరిగేటట్టు చేసుకునే పూచీ నీది. వెళ్ళు

(ఎడమవేపుకి కాశీ వెడతాడు. వెనకాలే లలిత వెళ్ళిపోతుంది)

జాలయ్య—మీ రేవో మందులు చెప్పారు, ఏమందులవి? నేను పుట్టిన తరువాత అవి విన్నే లేదే ?

శాస్త్రి—అవి మరీ అర్జెంటు వ్యాపారాల్లో వాడే బాపతులెండి.

జాలయ్య—ఇ దాకట్ణే చీ, సరాసరిగా మా అమ్మాయి పెంకితనం ?

శాస్త్రి—ఆడపిల్లలు అప్పుడప్పుడు మా చెడ్డ పెంకిగానే ఉంటారు.

జాలయ్య—అది ఆ కాస్త అంటే ఎంత ఇదవుతుందో మీకేం తెలుసు !

శాస్త్రి—యువకుల రక్తంలో ఉండే ఉత్సాహంవల్ల అల్లాంటివి పుడతాయిలెండి!

జాలయ్య—ఈ ఉద్రేకం నేను పసికట్టడంతోటే, పిల్లని ఓ గదిలో పెట్టి తాళం వేశాను.

శాస్త్రి—మీరు తెలివిగలవారు గనక !

జాలయ్య—మరి వాళ్ళకి ఉత్తరప్రత్యుత్తరాలు జరక్కుండా బందుచేశాను.

శాస్త్రి—అల్లానే చెయ్యాలి.

జాలయ్య—ఓర్చి ఓరు చూసుకోని స్తే ప్రమాదం జరిగి పోయేదేనా ?

శాస్త్రి—సందేహం ఏమిటి ?

జాలయ్య—మీరెరగరుగాని, అది వాడితో లేచి పోవడానికి కూడా తగిందిమాత్రం అవును

శాసయ్య—మీరు బహుసూక్ష్మబుద్ధితో వర్తించారు.

జాలయ్య—దాంతో ఎల్లానైనా మాట్లాడాలని వాడి ఏడుపుట. అదీ నాకు తెలిసింది.

శాసయ్య—అల్లాగా? అసాధ్యుడే సుండోయ్! ఏడోవ్?

జాలయ్య—కాని వాడు నెగ్గుతాడా?

శాసయ్య—వెర్రిమాట? మిమ్మల్నే! (చింతయ్య ఎడమ వేపునుంచి పరుగుపరుగున వస్తాడు).

చింతయ్య—బాబూ, కొంప తప్పింది. లలితమ్మగారు ఆ కాశీగారితో లేచిపోయారుట, ఆ వచ్చిన కంపౌండరేట కాశీగారు! ఆ శస్త్రవైద్యుడుగారే ఈ చికిత్స యావత్తూ చేశారు ఇక్కడకేది.

జాలయ్య—హా! ఏడీ! ఇల్లా దగాచేస్తావుట్రా, నీవైద్యం తగలెయ్యా! పిలు! పిలు! పోలీసువార్ని పిలు. ఓరి లుచ్ఛా! నీకు ఖైదె యిస్తానుండు!

చింతయ్య—ఏమయ్యోయ్! కదిత్తే బాగా జరగదు నీకూ నాకూ జాగ్రత్త.

శాసయ్య—ఏం జేస్తావ్?

జాలయ్య—నోర్ముయ్! పోలీసుకోర్టుకి నెట్టిస్తాను, డొక్క చీరి ఎండేయిస్తాను. కొవ్వు తీయిస్తాను.

శాసయ్య—తీసికెళ్లడం ఎందుకూ! పోనీ మీరే చావగొట్టండయ్యా.

(కుడివేపునించి కాశీ వస్తాడు, వెనక లలిత వస్తుంది.)

మేం లేచిపోయి పెళ్లి చేసుగోవాలనుకున్నాం. కాని, లేచిపోవల సిన అవసరం లేకుండా షరో ఘరానా మార్గమే దొరికింది. మీా అమ్మాయిని మీారే నాకు ఇవ్వండి. సంగతి ఏమిటంటే, మాా పిం తండ్రి పోయాడుట, ఆ ఆస్తి యావత్తూ నాకు కలిసింది. ఇదుగో ఉత్తరం.

జాలయ్య—అల్లా చెప్పూ! నేను మొదణ్ణించీ అప్పుడప్పుడు నిన్ను గురించికూడా ఆలోచిస్తూనే ఉండేవాణ్ణిష్మీ! చెప్పద్దూ! సరే, లలితని ఇప్పుడు నీకివ్వడం తప్పనిసరి! డాక్టరుగారూ, అట్టే ఇక బెదరకండి!

జ్ఞానయ్య—చిత్రం. మీాకూతురు పెళ్లి మీా ఇష్టప్రకారం కుదరబట్టి నాకు దెబ్బలుపెళ్లి తప్పింది. చింతా కంత దూ సుకుపోయింది గాని నా వైద్యానికి బలేమందు దొరికింది.

(చింతయ్యతో) అయితే సరేగాని, నేను వైద్యుణ్ణని ఎవ తయ్యా మీాతో చెబుతా?

చింతయ్య—ఒక ఆడమనిషి. తరవాత, మాాచలమయ్య వెళ్లి కనుక్కుంటే తెలిసింది, నీ భార్యట!

జ్ఞానయ్య—నిజమే? (అని వెళ్ల బోతాడు)

జాలయ్య—సరేలే! పెళ్లిభోజనం కానిచ్చుగుని మరీ వెడుదుగాని!

జ్ఞానయ్య—తప్పనిసరిగా! కాని, ఇంట్లో కాలెట్టగానే మాా ఆవిడికి దెబ్బలు తప్పనిసరి!... (తెర)...

వద్దంటే పెళ్లి

వద్దంటే పెళ్ళి

["మోలియర్" చేత రచింపబడినటువంటి ఒక ప్రహసనానికి ఇది అనుసరణం, చాలమట్టుకు అనువాదం. ఈ ప్రహసనం 23–3–31 తారీఖున, ఆర్ట్సు కాలేజీలో, బ్రహ్మశ్రీ పింగళి లక్ష్మీకాంతంగారి అధ్యక్షతక్రింద జరిగిన సమావేశ సందర్భంలో మొదటసారి ప్రదర్శింపబడింది.]

పాత్రలు.

1. శానయ్య—ధనికుడైన ముసలిపెళ్ళికొడుకు
2. సరయ్య—శానయ్యకి స్నేహితుడు
3. శిఖామణి—వేదాంతి
4. శాంత— పెళ్ళికూతురు
5. చంద్రుడు—శాంతకి ప్రియుడు
6. రాజాలు—శాంత తండ్రి

పాత్రధారులు.

1. శానయ్య—మగ్గిరాల సత్యనారాయణరావు
2. సరయ్య—పుచ్చా పూర్ణానందం
3. శిఖామణి—సోమంచి ఎగ్గెన్న శాస్త్రి
4. శాంత—ఐ. భావనాచార్యులు
5. చంద్రుడు—టి. వి. చలపతిరావు
6. రాజాలు—ఉలిమిరి సోమేశ్వరరావు

రంగం-1

[శానయ్య ఇంట్లో వీధిహాలు. కొన్ని కుర్చీలు ఉంటాయి శానయ్య కుర్చీమీదించి లేచి, కుడివేపుకి తిరిగి]

శానయ్య—తలుపేసుకోండి, ఇక్కడున్నట్టు వస్తాను. ఇల్లు పదిలం. ఇంతలో అపసవ్యాలు ఏమీ జరగనియ్యవద్దు. డబ్బు కిచాటు రోజులు నాదగ్గిర బాకీ వసూలుచేసుగోడానికని చెబుతూ కొందరు నాకోసం రావచ్చు. వాళ్ళంతోటి, నేను ఊళ్ళోలేనని, ఎక్కడికి వెళ్ళానో ఎప్పుడొస్తానో తెలియదనీ, చెప్పండి. మరికొందరు సొమ్ము పట్టుకుని నా బాకీలు వసూళ్ళు ఇవ్వడానికొస్తారు. వాళ్ళతోటిమాత్రం నేను సరయ్య ఇంట్లో ఉంటానని చెప్పండి. (అని, కుడివేపుకి నిష్క్రమించబోయేసరికి, సరయ్య వస్తాడు.)

సరయ్య—డబ్బు విషయం తెలివి తేటలుంటే, ఇదిగో, ఇలాఉండాలి !

శానయ్య—(నిదానించి) ఒహోహో ! సరయ్యేనా ఏమిటీ! ఇంకేం ! చిక్కేలేదూ ? నేనూ మీయింటికి రావాలనే ?

సరయ్య—ఏం ఏం ?

శానయ్య—నాబుర్రలో గొప్పసంగతి ఒకటి ప్రవేశించింది. దాన్నిగురించి నీ సలహా పుచ్చుగోవాలని.

సరయ్య—అందుకు అభ్యంతరం ఏమిటి ? పరమ సంతోషం. రెండోవాడి ప్రేక్ష్యంలేకుండా కావలిసినంత మాట్లాడుకోవచ్చు.

శానయ్య—కూచోమరి, ప్రస్తుతసంగతి చాలా ముఖ్యమైన సంగతి. ఏవిషయంలోనైనాసరే, స్నేహితుల ఆలోచన పుచ్చుకోకుండా ఏమీ చెయ్యకూడదు.

సరయ్య—నీ ఆంతర్య స్నేహితుల్లో ఒకణ్ణిగా నన్ను కట్టిసందుకు విధేయుణ్ణి. సంగతిఏమిటో చెప్పి సెయి!

శానయ్య—నేను ఏం చెబుతున్నా బాగుందని నన్ను నువ్వు పొగడకూడదు. నీమనస్సులో ఉన్న మాట నువ్వు తెగేసి చెప్పాలి —అందుకు నేను నచ్చుగోసి నొచ్చుగోసీ, వేరు మాట!

సరయ్య—అల్లానే!

శానయ్య—మనస్సులోమాట పైకి చెప్పని స్నేహితుడు కంటె పాతకుడు మరి ఉండడు.

సరయ్య—నిజం.

శానయ్య—ఆంతరంగిక స్నేహితులు ఈ కాలంలో అరుదు.

సరయ్య—నిశ్చయం. (అని తొందరపడతాడు)

శానయ్య—అందుకని, నువ్వు నీహృదయం పైకి చెప్తావ్ అన్నమాట! ఖరార్!

సరయ్య—ఖరార్!

శానయ్య—ఒట్టేట్టు!

సరయ్య—మన స్నేహం మీద ఒట్టు. విషయం చెప్పు బాబూ, చంపేసేస్తున్నావ్.

శానయ్య—అల్లాయితే, విను. నేను పెళ్ళిచేసుకుంటే

వెలుస్తాయి. ప్రతిదినం, విధిగా జనం ఎందుకో అందుకు జేరు కుంటూండే చోటికి కొన్ని అంగుళాలదూరంలో కాఫీదేవాలయం అవతరించేస్తుంది. దీనికొక్క అవసరం కనిపెట్టి, వాటమైన స్థలం చౌకగా సంపాదించి సూక్ష్మంలో కాఫీ కొట్టు పెట్టేవర్పు అరవసోదరులది, కన్నాటసోదరులది. కాఫీ హోటలు తాలూకు పనిలో శతకనాకర్లు లేకుండా తమకేలీనం అయిపోవడం, విసుగు మరిచిపోవడం, ఒకనాడు శేషించిన పదార్థాలు మొన్నాడు తాజాగా చలామణీ చెయ్యడం, లాభం తీసి విశేషంగా ఆర్జించి బాగుపడి యావత్తు కుటుంబాన్నీ పోషించుకోడం లాంటి నాటిల్లో గూడకట్టు సోదరులు ప్రథమతాంబూలం కొట్టేశారని చెప్పడానికి సాహసించవచ్చు. తెలుగువాళ్ళల్లో వైశ్యులు పెట్టిన కాఫీహోటళ్ళు కూడా వ్యాపారరీత్యా నడుస్తూండేవి అవడంచేత అర్జనవిషయంలో మాత్రం జయప్రదంగా ఉంటాయి. తెలుగు బ్రాహ్మణ కాఫీ హోటళ్ళు అమశ్య చిత్రంగా ఉండేవి. అన్నింటాలా దివాలా అయి, పోగొట్టుకోడానికి మర్యాదలేక, చిరకాల ప్రియురాలు ఒకత్తె అడ్డు ఉండడంవల్ల నాటకాల్లో జేరడానికి వీల్లేక, కొందరు బ్రాహ్మణ నామధార్లు కాఫీహోటళ్ళు తెరుస్తూండేవారు. వీటిల్లో పదార్థాలు బాగా తయారయే బాపతువి కొద్దికాలంలో అంతరించేవి, తక్కినవి నామఃపునుగా ఉండేవి. కొన్నింటిలో మొహమాటాలు ఎక్కువ, పోలీసువారు ఫ్రీ, బలంగలవారు ఫ్రీ, తన్నినవారు ఫ్రీ, తన్నగలరు అనేవారు ఫ్రీ,

పనివాళ్ళు ఫ్రీ, తన బంధువులు ఫ్రీ, తను ఫ్రీ, ఇంక మిగిలిన వాళ్ళు బకాయి కాతా. ఒకవేళ ఇన్నీ జరిగీ కూడా నాలుగుడబ్బులు మిగిల్తే రెండు మూడువిధాల పైనల్. కాని, తెలుగువాళ్ళల్లో కుడా గౌరవనీయులు (ఎవరు వారు? ఆ మాటకొస్తే ఎవరు?) ఈ వృత్తిలో ధనార్జన చేస్తూన్నవారు ఇటీవల ఉంటున్నారు.

"కాఫీహోటల్" అనడానికి చాలామంది అప్రయత్నంగా "కాఫీ దేవాలయం" అని ఎందుకు అంటున్నారో తెలీదాం. అట్టి కాఫీ దేవాలయంలో కేవలకాఫీయే కాక అనేక ఇతర వస్తువులు దొరికినా, ఆయొక్క కాఫీ పేరే ఆలయం మొత్తానికి రావడంలోనే కాఫీయొక్క ఘనత వెల్లడి అవుతోంది. "టీ" నీరు ఒకటీ, "కోకో" ఒకటీ—ఈ రెండూ మహాగొప్పవైనట్టు కాఫీతో దెబ్బలాట కొస్తాయి. కాని, ఈ ప్రాంతాల్లో కాఫీ ద్రావకం తే నీరుని, "చా" హోవే, అంటుంది; కోకోని "కోకో! కం!" అంటుంది. పైగా కొన్ని విందు పార్టీలు జరుగుతుంటాయి "టీపార్టీ" లంటూ! నిజంపడితే వాటిని కాఫీ పార్టీలనాలి. అడ్డమైన దానికీ కాఫీ పేరుపెడితే కాఫీకి దిష్టి కొట్టి పోతుందని ఇతర పేర్లు చూసుకుంటున్నారుగాని, ఎక్కడైనాసరే మూడుపాళ్ళు కాఫీయే. కాఫీలోకూడా తాగడం అనేది ఉన్నా, స్పృహపోవడం లేక పోబట్టి పిన్నల్ని తీసుకుని పెద్దలు సయితం దీనికి ఎగబడుతున్నారుగాని, అలవాటు విషయంలో ఇదీ తత్తుల్యమే! ఏది? అన్ని అలవాట్లకి మల్లేనే కాఫీ అలవాటున్నూ! ఓ గడుసువాడు ఓ మెత్తటివాణ్ణి

మూలాచి బలవంతంగా ఊరికే ఇప్పిస్తాను. తరవాత, పీను ఒక రోజున తన భోజనానికి ఆలస్యం అవుతుందని తెలిసి ఓమూటు దేవాలయానికి వెళ్ళి సంగతి సందర్భాలు చూస్తాను, "ఓహో హో!" అనుకుంటాను. మొన్నాడు పీను పొరుగూరు వెళ్లి అక్కడ తనపని పెందరాళేకాదేమో అనే భయంచోస్వాన (అసలు పనే ఉండదుగామరీ, అంచేత!) కాఫీహోటల్కి పోసి అని వెళతాడు. నాలుగోనాడు భోజనం ఆలస్యంకాదని తెలిసినా, తనకి డబ్బులక్ష్యంలేదని ప్రకటించడానికి వెనక తనికి ఇప్పించిన వాణ్ణి దేవాలయానికి కొట్టుగెళ్ళి, వారికి గురుదక్షిణగా నార్చి మేపుతాడు. పనపడి "మనం (అనగా తనే) ఎప్పుడు పూనాలంటే అప్పుడేమూన్తాం అల్లాంటిదిలేదు. (అని నాలిక చప్పరించి) కాని, ఏమిటో" అంటూ మధ్యాహ్నం, సాయంత్రంకుడా వెళ్ళి సంధ్యావందనం పూర్తి చేస్తాడు అక్కణ్ణించి కాఫీ తాగితేగాని "మోహన్" కాదంటాడు, కాకూడదంటాడు, తాక్కపోతే తలనొప్పి, తోచకపోవడం, పిచ్చి పిచ్చిగా ఉండి మెదడు పనిచెయ్యకపోవడం, కాళ్ళు పీకడం— లాంటివి ఉద్భవిస్తాయి అంటాడు. కాబట్టి, కాలక్రమాన్ని బలవంతం, కక్కుర్తి, దర్జా, ప్రతిమర్యాద, ముహమాటం, అలవాటు కాని అలవాటు, అలవాటులాంటిది, అలవాటే, అభ్యాసం, అవసరం, ఉండలేనితనం, వ్యసనం, తప్పనిసరితద్దినంలోకి దిగుతుంది వ్యాపారం. అందుకని, నిర్బంధంగా కాఫీకోసమున్నా, ఐచ్ఛికంగా ఇతర తినుబండాల కోరకున్నా, ఇంటి

దగ్గర నేర్పేసితే ఇంటిల్లిపాదికీ అలవాటవుతుందని భయం వల్లనైతేనేమి, ఎన్నాళ్ళు బ్రైబింగుపొందినా తమకి గాని, బ్రైబింగు ఇచ్చినా తమ అడంగులకిగాని కాఫీలో పాళ్ళు అవగాహన కానందువల్లనైతేనేమి, జనులు దేవాలయానికి వెళ్తూంటారు. కాఫీహోటలుబాధర్యమూ అని కొందరు పెద్దలకి పెందరాళే నిద్రలేవడం, కొందరు పిన్నలకి పొద్దెక్కకుండా స్నానం చేస్తున్నాయి. ఇటీవలకొందరు పట్టుదల విద్యార్థులు ఝాము తెల్లారకట్టే వెళ్ళి, హోటల్ మేనేజర్ని లేపుతున్నారు—అసలు ఒకవేళ తనకి డబ్బొచ్చేమాట మరిచిపోయి ఆలస్యంచేస్తాడేమో అని. ఒక కాఫీదాసు ఉద్దేశం తను కాఫీ సేవించకపోతే ఎల్లాగని! ఒకాయన ఊహ, తను కాఫీపుచ్చుకోకుండా సూర్యోదయం అవుతూ ఒకటా! అని. ఒక ఆసామీ నమ్మకం తను నిద్రలేచినంతనే త్వరగా కాఫీతాక్కపోతే ప్రపంచపు "సివిలిజేషన్" "హాల్ట్" వుతుందనే. ఒక పెద్దమనిషి తను కాఫీ పుచ్చుగున్న సంగతి నలుగురితోటేనా అంటేనేగాని అక్కడికి కసితీరదన్నాడు, ఆయనే ఒకవేళ కర్మవశంచేత కాఫీ తాగడం లేటయితే. "ఏమండీ, లేటయిందేం ఈవేళ?" అని ఎవరేనా అడిగినప్పుడు "అబ్బే, రెండోమాటులెండి!" అని అబద్ధం ఆడడం ధీరలక్షణం అని శాసిస్తున్నాడు. ఒక ప్రముఖుడు కారణాంతరంవల్ల పల్లెటూరిలో పదిరోజులు ఆగవలసొచ్చి, అక్కడికి అయిదుమైళ్ళలో ఉన్న బస్సీబండీమీద వెళ్ళి అనుదినమూ కాఫీమాత్రమే పుచ్చుగుని వచ్చి, ఆకాఫీ

యేనా బాగుండలేదని స్నేహితులతో విచారంగా చెబుతూ, వాళ్ళనికూడా ఏడవమంటాడు. ఒక కర్మిష్ఠి తనతండ్రి తద్దినం నాడు "ఈ వేళ కాఫీ ఎల్లాతాగను అండీ, మాసికమాసి" అనుకొని, బ్రాహ్మలొచ్చేవరకూ ఓర్చుకుని, ఎల్లాగో తద్దినం కానిచ్చి, పిండాలు గంగలో కలిపి ఇంటికి వచ్చేటప్పుడు దార్లో కాఫీహోటలికి వెళ్ళి, రెండుమూడు కప్పులు తాగి, ఇంట్లోపడి తలకి వస్త్రేసుకుని నిద్రపోయి సాయంత్రానికి లేచి అప్పుడు కొంచెం మెతుకులు కొరికేవాడు. ఒక పితృభక్తుడు కాఫీ ప్రియుడైన తన తండ్రిగారి ఆబ్దికం అయిపోయి బ్రాహ్మలు ఇక వెళ్ళిపోయేటప్పుడు వాళ్ళిద్దరిచేతా చెరో మరచెంబుడు కాఫీ తాగించి మరీ వాళ్ళని సాగనంపేవాడు.

ఇంతాచేసి కాఫీ అనే ద్రావకంలో మిళాయించేవి ఏవి అని అడిగితే, పాలు, పంచదార, కాఫీగింజల చూర్ణంతాలూకు సారం. ఈ నాటి కుంకుమపువ్వులను, సీకాయలను, చింత గింజల చూర్ణసారము, హాలాహలం వీటికి కల్తే నల్లగా ఊరుకుంటుంది. తెలుగులో ఈసారాన్ని "డికాక్షన్" అంటారు. (సంస్కృతంలో కషాయం అనచ్చు). "సుబ్బరంగా పాలే పుచ్చుకోకూడదూ రాజాలాగ; డికాక్షన్ అంటూ అహోరించకపోతే!" అని కొందరు కూకలేస్తూంటారు. తెల్లగా ఉండే క్షీరానికీ నల్లగా హాలాహలంలా ఉండే డికాక్షన్‌కీ పొత్తు ఎక్కడ ఏడిసిందని వారి ఉద్దేశం. కాని, వాటిసంబంధం సముద్ర మథనకాలం నాటినించీ వస్తూనే ఉంది. ఈ రెండూ

కలిపేసరికి దీని తెల్లవర్ణమూ దాని నల్లవర్ణమూ కూడా పోయి మధ్యవర్ణం ఒకటి ఖాయపడుతుంది. అనగా క్షణ క్షణమూ కాఫీహోటళ్లలో ఆ యొక్క వర్ణసాంకర్యం ప్రత్యక్షం అవుతూంటుంది. ఆమధ్యవర్ణానికి ప్రత్యేక వ్యక్తిత్వం విశేష ఖ్యాతీకూడా ఏర్పడ్డాయి. "మీరు ఈమాటు మెడ్రాసు వెళ్ళినప్పుడు నాకు ఓ కాఫీకలర్ స్టిక్కు తెచ్చిపెడుదురూ!" అని పెద్దమనుష్యులు తమ స్నేహితులకి జ్ఞాపకం చేస్తూంటారు కూడాను. అంతేకాక ఆ రెండూ కలపడంలో సొగసుంది! కలపడం అంటే తెలుగువాడి కలపడం కాదు. తెలుగువాడికి కలవడం ఎంత తెలుసునో కలపడంకూడా అంతే తెలుసు. కలిపినా వేరుచేసినా అరవలది ఆ నేర్పు. అందులో రప్పు దేరిన అరవ అయ్యరు కాఫీకలపడం చూస్తే మెడ నెప్పెట్టి పోతుంది. ఎవరో ఒక కొత్త కాఫీదాసు వీధులో నడుస్తూ, "ఈ కాఫీ హోటలు బ్రాహ్మలదేనా?" అని కనుక్కుని, వచ్చిన సమాధానం తనకి నచ్చిన తరవాత లోపల ప్రవేశిస్తాడు. అప్పుడే ఎవరూ కనిపెట్టకుండా, దొంగచాటుగా తన మొహం అద్దంలో ఎల్లా ఉంటుందో చూసుకుని మెచ్చుకుని, "ఓ కప్పు కాఫీ ఇవ్వండి" అని ఆర్డరు జారీచేసి, ఒక బల్లదగ్గిర ఉండే ఖాళీకుర్చీ ఈడ్చుకుని కూర్చుంటాడు—ప్రపంచంలో సహం వ్యాపారాలు తనతో ఉన్నట్టు. ఈపాటికప్పుడే అయ్యరు ఒక కప్పుల జోడీ లాగిపుచ్చుకుని, ఒక "స్పూను" పంచదార లోపలిగిన్నెలో గిరవటేసి, "ఎన్నా సార్ కప్పా, అర కప్పా,"

అంటాడు. అని, జబాబు ఏమైనా నకే, సాధార ణంగా కప్పే కలుపుతాడు. ఆమట్టున అతడు లోపలి కప్పు కుడిచేత్తో పైకి తీసి గుర్తుపుమొహాంవాళ్ళు తగిలేవరకూ పైకెత్తి, ఎడంకప్పు కుక్కమూతివాళ్ళకి అంటుగునేదాకా కిందికి పెట్టి, అంత ద్రావకమూ హడిలిపోయి జవజవలాడి పేకదారంలా అయ్యేట్టు తోణక్కుండా పాకం తీస్తాడు. ఈలోపు గానే కాఫీ కొచ్చినవాడు తన ఎదటి బల్లమీదకప్పులూ, కాఫీ చుక్కలూ, ఏరేసిన ముర్చి ముక్కలూ చూసి, "ఈబల్ల కొంచెం తుడవాలండి" అని కేకేస్తాడు. ఆఖరంగా కప్పులు లాగే కింకరుడు హాజరవుతాడు. కొండొకచో ఈపనికి ఒక మలయాళీ ఉంటాడు. అతడికి జుట్టు రేవునెత్తిమీద మాత్రమే ఉంటుంది, నడికుప్ప మీద పెంకులున్నట్టు. అతడు గబగబా ఓ బాల్చీలాంటిది తెచ్చి దింపుగుంటాడు. దింపుగుని కప్పులు దాన్లో పారేసి ఒకవేళ రూల్సు ఎరగనివాళ్ళు పోసిననీళ్ళు విస్తారంఉంటే గుడ్డతోనే (అది సాధారణంగా తడవదు, కాలదు) బాల్చీలోకి తోసుగుంటాడు. పిదప తనగుడ్డతో బల్లంతా శుభ్ర పరిచే సంకల్పంతో పాముతాడు. దాంతోటి ఒకచోటి మాలిన్యంసర్వత్రా సర్దుకుంటుంది—ఒకడితప్పు అనేక మందిని వెంటాడించినట్టు! పైపెచ్చు ఆగుడ్డకి సంబంధించిన గంధ ద్రవ్యాలు బల్లకే అంటుగుని ఒకవిధమైన కొత్తవాస్నను తయారై ఈగల్ని ఆకర్షించి వాటిని మరి వదల్దు. తక్కిన ఈగలు ఈ సంగతి కనిపెట్టి, మనుష్యులమీదగాని వాలడం

పారేస్తాయి. కప్పులమీంచి ఆవిరి వస్తూంటే కాఫీ తాగడంలో సర్వీసు చేసేవాడు "అబ్బా వేడిస్మండి" అని అది చల్లారేవరకూ కప్పు ముట్టుకోకుండా ఆగుతాడు—కాఫీహోటళ్లలో అస్పృశ్యత గురించి పట్టింపులు లేవని తెలిసికూడాను! అది చల్లారిం తరువాత, చక్కెర ఎక్కువగా వేయించుకుని, ఆకప్పు పైకెత్తి గడగడా పానకం తాగినట్టు పీల్చేస్తాడు. కాని, కాఫీ ద్రావకం సంప్రదాయానుసారంగా తాగనేర్చిన శిష్టులు నెమ్మది నెమ్మదిగా ఊదుకుంటూ, చప్పరించుకుంటూ, మాటలు చెబుతూ, కాస్త కాస్త చొప్పున కాఫీ కతుకుతారు. ఒక్కొక్క పెద్దమనిషి పెద్దకప్పు బల్లమీదే వొదిలేసి చిన్నకప్పుని మూతిదగ్గరికీ, బల్లమీదికీ మళ్ళీ మూతిదగ్గిరికీ—ఇల్లాగా సెకనుకి రెండుసార్లు బదలాయిస్తూంటాడు. ఆసమయంలో బల్లమీద పెద్దకప్పుయొక్క ఉపయోగం పూర్తి అయింది కాబో సనుకుని కప్పుల కింకరుడు దాన్లో ఇంకా కొంత కాఫీ ఉండగానే కప్పుని బాల్చీలోకి దిగలాగుతాడు——కొన్ని ప్రాణా లుండగానే మనిషిని పాడెమీదికి లాగేసినట్టు. ఈ విషయంలో కొందరు కుశాగ్రబుద్ధులైన కాఫీదాసులు దూరం ఆలోచించి, తమరు తమ కుడిచేతితో చిన్నకప్పులోంచి కాఫీ ఆరగించేటప్పుడు, బల్లమీద పెద్దకప్పు ఎడంచేతితో వడేసి, రాయల్లా పట్టుకుంటున్నారట! వాళ్ళ ఊహ కప్పుల కింకరు డొచ్చి బల్లమీద కప్పు లాక్కు పోబోతే, తనూ ఆ యమకింకరుడూ తద్విషయం కుస్తీ పట్టొచ్చు గదా అని!—— సత్యవంతుడు ప్రాణాన్ని

"పోవుచున్నాడె!" అంటూ సావిత్రి కటూ, "హో, బాల!" అంటూ యమునా ఊటూ పాడుతూ లాగేసట్టు!

కాఫీ దేవాలయం ఎల్లకాలమూ హడావిడిగానే ఉంటుంది (పూర్ణాలు రోజుల్లో తప్ప). కాని అందులో ఉదయం, ఒంటిగంటకీ, సాయంత్రం టైములో మాత్రం ఊపిరి సలపకుండా ఉంటుంది. ప్లేట్లు, చమ్చాలు, గ్లాసులు సద్దిరాల చప్పుడు వినిపిస్తుంది. అందచేత వాడికి చాకచక్యం చాలా అవసరం. ఆలస్యం కూడా అరవచేష్టు. అందులో ఒక్కొక్కడు అష్టావధాని. "ఏం కావాలండీ మీకు!" అని చెవుగుడి ఆగుతూ వినుక్కుంటూనే, వెళ్ళిపోయే ఇద్దరు ఇవ్వవలసిన డబ్బు గుంచి మేనేజరుతో "ఎక్స్ట్రానా, రెండు బేర్" అంటూనే, బల్ల తుడవమని అప్పుడే ఎవరో కోరగా "బల్ల తుడవరా ఎదవా" అని తుడిచేవాణ్ణి కనురుతూనే, "నాకు పెసరట్టండోయ్" అని అప్పుడే ఎవరో కోరగా, లోపల వుడే వాడికి "పెసరెట్ రోస్ట్" అని కబురు అందిస్తూనే, దొడ్లో కప్పులుకడిగే వాణ్ణి "కప్పు లేవిరా, బేగీ" అని పళ్ళు బిగించి లోపల తిడుతూనే, లోగడ దరఖాస్తు చేసుకున్న ఎనమండుగురికి ఎనిమిది ప్లేట్ల నమును ఎక కాలమందే ఎడం చేతిమీద గోపురంలా పేర్చుకు వచ్చి టకటకా ఇస్తూనే, వాటికే ఎనిమిది కప్పుల కాఫీ ఓకే సారి ఎడం చేతి వేళ్ళతో నొక్కి తెచ్చి, ఒకొక్కరి ముందు ఒకొక్క కప్పు పెట్టి, ఒక ధరించి ఒకొక్క సెకనులో ప్రతి కప్పులో కాఫీసీ ఒకొక్క సారిగా

"జావలవర్సు" సాగదీసినట్లు పిలక సాగదీసి కూచోబెట్టి చక్కా-
బోతూంటాడు. "గంటైంది చెప్పి, ఇంకా నాకు ఉప్మా
అందలేదు" అని కొందరు మేనేజరుతో ఫిర్యాదు చేస్తూంటారు.
"ఒక అర కప్పు కాఫీ తెస్తు బాబూ! నేను కారుకి పోవాలి"
అని కొందరు విసుక్కుంటూంటారు! "ఈవేళ ఇడ్లీలోకి సాం
బారా, పచ్చడా?" అని కొందరు అడుగుతూంటారు. ఏవృత్తిలో
ఉండేజనం అయినాసరే కాఫీపుచ్చుగోందే పన్లోకి త్రికరణశుద్ధిగా
దిగరు. బండీవాడి మొదటి కిరాయి డబ్బులు కాఫీకి, పుల్లలవాడి
మొదటి ఫట్టి డబ్బులు కాఫీకి, మంగలిచేసే మొదటి క్షౌరం
డబ్బులు కాఫీకి. అందుకని కొందరు ఘరానా రకం వీధికొట్టు
వాకిలి లోపలికి జొరబడుతూంటారు—గర్భ గుడిలోకి జొర
బడ్డట్టు. కొందరు తమరి మాట వడ్డన వాళ్ళు ఎంత సేపటికీ
వినిపించుకోకపోతే, చనువుచేత తమరే వెళ్ళి పెసరట్టు వగైరా
వేసుకుంటారు—స్వహస్తపాకల్లాగు. ఒక్కొక్క పట్టింపు
పెద్దమనిషి వాలూ, డికాక్షనూ వేరే వేరే తెమ్మని అవి తనే
మిళాయించుకుంటాడు, మహా. ఒకొక్కడు ముందు ఒక
అరకప్పు తాగి, మాట్లాడుతూంటే మళ్ళీ అరకప్పు తెమ్మని,
కప్పు రేటు ఇస్తాడు— ఈపద్ధతి తనకి కాస్త రాహిత్తు
కాకపోతుందా అని! ముర్ఖాణ్ణించి మేనేజరు ఇందుకు ఒప్పు
గోడు. "ఇంతమంది వచ్చి ఇన్నిరకాలుగా ఫలారాలు చేస్తు
న్నారుగదా ఎవడు ఎంత ఇవ్వాలో సరిగ్గా చెబుతారండీ,
ఈ వడ్డనవాళ్ళూ! ఏమి చేతండీ, వీళ్ళది!" అని కొందరు,

వడ్డనవాళ్ళని మెచ్చుకుంటూంటారు. కొందరు, వడ్డనవాళ్ళతో లెక్కల్లో తేడాలొచ్చి మేనేజరుదగ్గర పేచీల్లో ఉంటూంటారు. ఈలోపుగా మేనేజరుగారి చిరపరిచయులు చక్కావస్తారు. దాంతో మేనేజరు "మాష్ట్రా! పంతులుగా రొచ్చారు, ఏం కావాలో సెలవియ్యండి! నాలుగు ఇడ్లీ ఇయ్యి సాంబారేసి" అని వడ్డనవారితో అని, "ఈవేళ సాంబార్ చాలా నైస్‌గా ఉందండీ, సార్" అని బలవంతం చేస్తాడు. "అత్తారింట్లో కంటేకూడా ఏం బలవంతం చేస్తున్నావోయ్! ఎటొచ్చీ నువ్వు బిల్లుచేస్తావు! నీ సొమ్మేం పోయింది" అని లోపల అనుకున్నా, చుట్టుపక్కల అనేకమంది ఘరానా మనుష్యులు (అసలా కాఫీదాసులంతా ఘరానా మనుష్యులే!) వింటూండగా తను అక్కర్లేదనడం తన ఆత్మ గౌరవానికి మిక్కిలీ భంగం అనుకుని, నలుగురు ఎదటా తను పిసినిగొట్టు కానట్టు ప్రకటించుకోడానికికుడా అనుకూల సమయం అదే అనుకుని, "సరే, తెమ్మను" అని ననుగుతాడు. విడివిడిగా వచ్చినవాళ్ళల్లో కొందరు డబ్బు ఇచ్చేస్తారు, కొందరు రాసేస్తారు, (ఈరాతలన్నీ మేనేజరుకి ముట్టితే అతడు కుబేరుడవుతాడు). కొందరు పరిచయులు ఇంతాఅని చెప్పేస్తారు, కొందరు ఇంకా ఘరానా వారు బరాబర్‌గా చక్కాపోతారు. పదపడి ఎవరో ఒకాయన అయిదారుగురు అతిథుల్ని తీసుకొని తయారవుతాడు. అతిథులు సాధారణంగా కోర్టు సాక్ష్యాలకి వచ్చినవారో, డబ్బున్న కుర్రాణ్ణి ఉబ్బేసి వాణ్ణి గ్రంథంలోకి దింపి వెంటపడి వచ్చినవారో, ఎవడికేనా ఎందులోనేనా లాభం

రావడంవల్ల వాణ్ణి మొహమాటపెట్టి తోలుకొచ్చినవారో, ఒక స్త్రీ స్నేహితుణ్ణి చూడొచ్చిన బంధువులో అయి ఉంటారు. సమూహంగా వచ్చిన వాళ్ళలో కొన్ని విశేషాలు జరుగుతూంటాయి. కొందరు సర్వోన్మాహమాటస్థులు కలిసి వస్తారు. ఒకరిచేత మరోడు పెట్టించాలని ప్రతీవాడూ ప్రయత్నిస్తాడు. అందుకని వారిలో ప్రతివాడూ (ఎంతైతే తనకేం!) తెగ ఆర్డరు ఇస్తూంటాడు. వీరిలో గడుసువాళ్ళంతా ఘనపదార్థాలు గబగబా నమిలేసి, చివరికి ద్రవపదార్థాల్లోకి వచ్చి కాల్తూన్న కాఫీ అయినా సరే నోట్లో పోసేసుకుని వీధులోకెళ్ళి నిలబడతారు. మిగిలిపోయిన చాదస్తుడు ఉసూరని బిల్లు చెల్లిస్తాడు. కాని ఒకసారి ఇద్దరు తమాషా స్నేహితులు ఒక కాఫీదేవాలయం ఎదట కలుసుకుని, "ఇదుగో, మీకోసమే చూస్తూంటా, రండి!" అంటే, "ఇహనేం, నే వెతికేదీ మీకోసమే!" అని ఒకర్నొకరు ఆహ్వానించుకుని, ఆలయంలో ప్రవేశించారు. ఒకడు కాస్తంత పెద్దమనిషి, రెండోవాడు ఆకాస్తంతే చిన్న మనిషి. కాని లోపల అభిప్రాయాలు మాత్రం తిండిఖర్చు వీడికి రుద్దాలని వాడూ, వాడికి రుద్దాలని వీడూ.

పెద్ద—చూస్తారేం? తెమ్మనండీ!

చిన్న—తమరు పెద్దలు! తమరే ఉపక్రమించండి.

పె—ఎవరైతే ఏముందీ? మీకు చాదస్తంగాని!

చి—అందుకనే నండి నే అన్నదీను.

పె—(వడ్డనవాడితో) నాలుగేసి ఇడ్లీ సాయ్యేసి తెండి!

చి—(కాస్సేపు ఆగి) నాలుగేసి పెసరట్లుకూడా తిండి ఇంత అల్లం పారేసి!

పె—(పదార్థాలు గబగబా బొక్కుతూ) రెండేసిప్లేట్లు సేమియా!

చి—(ఓప్లేటు సేమియా మందుచ్చుకున్నట్టు ఒకేసారి గొంతిలో పోసుగుని) నాలుగేసి థైర్ వడ! పెరుగేసి!

అంటూ చెరోనాటి అర్డరుచేస్తూ మొత్తం జణా తక్కువ రెండురూపాయలు తిన్నారు. ఇంతలో చిన్నవాడు మూతి కడుక్కుంటూంటే, పెద్దవాడు, వీధిలో సైకిల్ మీద పోయే ఒకాయన్ని కలుసుకోవలసిన పనున్నట్టు మిషపెట్టి, ఆయన్ని కేకేస్తూ, చివాల్న లేచిపోయాడు. చిన్నవాడు కంగారు లేకుండా, చెయ్యి తుడుచుకుని పెద్దాయనకంటె మరోఆకు చదివే ఉన్నవాడవడంచేత, బల్లమీద సిద్ధంగాఉన్న కిళ్లీలు రెండు చేతిపుచ్చుకుని, ఆ పెద్దాయన కాతా పేజీ తీసి రెండు రూపాయలూ అందులో రాసి చక్కాపోయాడు. వీటిల్లో ఎవరు నెగ్గుతారో చివరదాకా తెలియదు.

మరో తరహావాళ్లున్నారు. వారు కలిసేవచ్చి, తిని, కాఫ్యాదులు తాగి, తుమ్మత్తపుఖుర్చు ఇవ్వడానికి ప్రతీవాడూ తలో మనీపర్సూ పెళ్లగిస్తాడు (అందులోఉన్న డబ్బుసంగతి వేరువాళ్ల)! కాని వారి నాయకుడు "పుచ్చుకోకండి, నిజంగానే!" అని మేనేజరుతో సిక్కచ్చిగా చెబుతాడు. అంతమాట్టు కొచ్చినా కుడా అతి ఖుల్లో ఒక్కొక్కడు (చివరకి

తనని ఎల్లానూ ఇవ్వనివ్వరుగదా అనే ధైర్యంకొద్దీ)" చిల్లర నా దగ్గిర ఉంది గా!" అంటాడు—(కాఫీహోటల్లో చిల్లరకి కరువొచ్చినట్టు!) అటువంటప్పుడు ఆ నాయకుడు మొహమాటస్తుడైతే "నా దగ్గిరా ఉంది!" అని తనే చెల్లిస్తాడు; నిర్మొహమాటస్తుడైతే, "సరే, అల్లాయితే!" అని ఊరుకుంటాడు. ఆ ఎళంగా ఆ అతిథి లోపం, అడ్డంగా మాడి, చచ్చినట్లు మానవత్తుసామ్మూ దాఖలుచేసుకుని, "అన్నన్నా! మనకి వెళవ తొందరన్నీ" అని ఒక్కడూ ఉన్నప్పుడు పక్కకి తిరిగి వేలు కొరుక్కుంటాడు! ఒకడు తనుతిన్న ఖర్చునాయిన్ని తన స్నేహితుడు చెల్లిస్తాంటే, రాసిఆకులా ఊరుకుని, ఇవతలపడ్డ తరవాత ఆడబ్బులు వాడికి ఇవ్వమాన్నారా తాడు, (ఏ మొహం పెట్టుకుని వాడు పుచ్చుగో వచ్చాడని)! వాడు "ఆఁ, పోదురూ!" అని బెట్టుచేసినప్పుడు. "పోనీలెండి, అథమం కిల్లీలేనా నన్ను కొననియ్యండి!" అని ఆ ఖర్చు తను అచ్చుగుని, "మీరు సిగరెట్టు కాల్చరనుకుంటాను!" అంటాడు. అంటే రెండోవాడు "కాల్చకేం లెండి, ప్రస్తుతం అక్కర్లేదు" అని అనేస్తాడు. కొందరు పెద్దకండువాలు వేసుకునిఉండీకూడా స్టిక్కులూ, కొత్తజోళ్ళూ, తాంబూలం వెయ్యాలనే ఊహతో అవి దొరక పుచ్చుగుని, ఒకవేళ మేనేజరికి గాని, ఆవస్తువు యజమానికి గాని, దొరికిపోయి నప్పుడు, "మీదా? మీదే?" అని ఆశ్చర్యపోయి, నవ్వుతూ, "అచ్చంగా నాదే అనుకున్నానండి!" అని అది అక్కడ వొదిలి పెట్టి జారిపోతారు!

ఒకరొచ్చి, "కప్ కాఫీ, స్ట్రాంగ్, ఎసెన్స్" అంటాడు. "స్ట్రాంగ్" అనడం ఎందుకంటే, కాఫీ తనపూర్వాన్నించీ ఎరుగున్నదే అని నలుగురికీ తెలియాలని, ఎంత తక్కువ పంచదారా, ఎంత ఎక్కువ డికాక్షన్ తోనూ కాఫీ తాగగలిగితే అంత నాజూకుమనిషి అనుకుంటారని, కేవలం డికాక్షన్ (అనగా హాలాహలం) అస్ఖలితంగా స్వీకరించి శివుడంత వాడు కాగలిగిన తన ఆదర్శం నలుగురూ గ్రహించాలని. ఇంకోరొచ్చి, "కోదండపాణీ! నువ్వే ఇవ్వావోయ్, ఒకప్పు కాఫీ!" అంటారు. అనగా వారి ఉద్దేశం, "ప్రతీ ఎల్లయ్యా తిక్కినవి వడ్డించగలడుగాని, కాఫీ కలపలేడు! కాఫీలో పాలు మాత్రమే కాక పాళ్ళు కూడా ఉన్నాయి! (అవి ఏ మాత్రం చెడ్డా డబ్బులు తమ్ముడండగ!) ఆ పాళ్ళు నీకే తెలుసు! అదో కళ ఆర్టు! ఆ ఆర్టు నువ్వేకాని!" అని. కొందరు, ముందు డికాక్షన్ తక్కువనీ, అది పోసింతరవాత పాలు తక్కువనీ, (విసుక్కుని) వద్దనవాడు కాసిని పాలచుక్కలు రాల్చింతరవాత మళ్ళీ డికాక్షన్ తక్కువనీ అనేవారుంటారు! కాని, వాళ్ళు రోజుకి ఓ కాఫీ హోటలికి వెళ్ళాలి, వెడతారు.

కాఫీ దేవాలయాల్లో విడికాన్సు లగాయతు వందరూపాయల నోటుదాకా చలామణీ అవుతాయి. "నాకు కాఫీ ఖర్చు జోరైపోతోందండీ! ఇక మానాలి!" అంటూనే ఉంటారు కొందరు. కొందరు జబ్బుచేసి పడిపోయి కుదిరేవరకూ మానేస్తారు. కొందరు జబ్బులో, డాక్టరుగారి అనుమతిని మరోకప్పు పుచ్చు

గుంటూరు కొందరు ఎల్లానేనా మానాలని, ఆ టైముకి, కాఫీ ప్రత్యామ్నాయి వేడి నీళ్ళో, చారో ఊదుకుని కొద్దికొద్దిగా పీలుస్తారు. కొందరు మానని వాళ్ళు, ఆ టైముకి ఇంత చెప్పేసి మజ్జిగే దేశవాళీ కాఫీగా భావించి పుచ్చుకుంటారు. ఒకొక్కడు ప్రాణాలు ఉగ్గపెట్టుకుని పదరోజులపాటు కాఫీమానేసి, పదకొండోనాడు తెల్లారకట్టనించి పూటకి మూడుకప్పులు మింగి లోగడ బాకీకూడ తీసుకుంటాడు. ఒకాయన తన పక్క ఒక దారుణారోగి కూచుని కాఫీ తాగుతూండడం అసహ్యించుకుని కాఫీ మానేశాడుట—ఆప్పాటుకి! కాఫీ మానేసి, కొందరు అన్నదానాలు, కాఫీహోటలుకి వెళుతూనే ఉన్నారు. "మానేశావు గదా, ఇక ఎందుకయ్యా!" అంటే "క్లైమేట్" కోసం అని చెబుతున్నారు.

ఆ స్త్రీజనం చెప్పినట్లుగా ప్రతీరోజూ, అవాంతరాలు జరిగితే తప్ప, కలుసుకునేచోటు కాఫీ దేవాలయమే. ఇల్లాంటి సంస్థలు లేకపోతే ఎవరిపన్లో వాళ్ళుంటారు గనక ఒకరొకరికి పరిచయమే ఉండదు. మరీగొప్పవారు కానివార్ని ఎవర్నైనా పొద్దున్నగాని, ఒంటిగంటకిగాని కలుసుకోవాలంటే, అందుకని మామూలైన దేవాలయం కనుక్కుని వెడితే సరి! ప్రయాణాల్లో ఎవరైనా "మిమ్మల్ని ఎక్కడో చూచినట్టుందండీ!" అని ఇంకోర్ని హెచ్చరించినప్పుడు వీరూ వారూ జ్ఞాపకశక్తులు కలబోసుకుని ఆరాలు తియ్యగా, ఆ కలుసుకోడం ఏదో కాఫీ దేవాలయం లోనే అయిఉంటుంది. వార్తలు పుట్టడానికీ, ప్రకటన చెంద

శానయ్య—విధేయుణ్ణి.

రాజాలు—ముహూర్తానికి చాలావ్యవధి ఉన్నట్టుంది. అప్పుడే తర్లివచ్చారా?

శానయ్య—క్షమించాలి.

రాజాలు—నాకూ తొందరగానే ఉంది, ముహూర్తం ఎప్పుడు వచ్చునా అని.

శానయ్య—నేను వేరే పనిమీద వచ్చాను.

రాజాలు—నేను అంతటికీ ఏర్పాట్లు చేసేశాను. బాజా భజంత్రీలు, పాటకులు, బూటకులు, భోజనాలు, తాంబూలాలు, అన్నీ రడీ. మా పిల్లకూడా సిద్ధంగా అవుతోంది! మీరే తరవాయి.

శానయ్య—నేను... అంతమాత్రం రానండి.

రాజాలు—పర్వాలేదు, మీకు నచ్చేటట్టే జరుపుతాం లెండి.

శానయ్య—అది కాదయ్యా, వినిపించుకోక వచ్చావేం, నేను మరోపనికోసం వచ్చానంటూంటే!

రాజాలు—చాలు చాలు, రావయ్యా అల్లుడుగారు. (అని జబ్బపట్టుకుని కుర్చీమీద కూర్చోపెడతాడు. శానయ్య లేచి మళ్లీ యెడంగా వెడతాడు.)

శానయ్య—మీతో రెండుమాటలు తమతో చెప్పాలి.

రాజాలు—ఏమిటయ్యా పట్టింపులూ, ఇప్పట్నించీ ఇలాగే! బాబ్బాబు! (అని గడ్డం పట్టుకుని) ముందు వచ్చికూచో.

శానయ్య—నేను కూడా వోను. మొదట మీతో ఓమాట చెప్పాలి.

రాజాలు—ఒక మాటా ?

శానయ్య—అవును.

రాజాలు—ఏమిటది ?

శానయ్య—నేను, తమకూతుర్ని, నాకిమ్మని, మిమ్మల్ని లోగడ అడిగినమాట వాస్తవమే. అందుకుమీారు ఒప్పుకున్న మాట కూడా నిజమే. కాని,

రాజాలు—కాని...

శానయ్య—కాని, నేను కొంచెం ముదురు. ఆ అమ్మాయి లేత. నావంటివాడు ఆమెకి తగడు.

రాజాలు—క్షమించాలి. మీారు మాపిల్లకి పూర్తిగా నచ్చారట. మీాతో సుఖంగా జీవిస్తుందిట, మాపిల్ల.

శానయ్య—కాదయ్యా! నాకు మాచెడ్డతిక్క. అప్పుడప్పుడు నాకు పైత్యిస్తుంది.

రాజాలు—అల్లాంటప్పుడు మా అమ్మాయి జాగ్రత్తపడగల మనిషే! ఏమీా ఫర్వాలేదు.

శానయ్య—సరేలెండి. నేను అవకరపు మనిషినని ఆవిడికి అసహ్యం వెయ్యవచ్చు!

రాజాలు—వేస్తేం ? గుణవంతురాలి యొక్క మొగుడు ఎంత అసహ్యంగా ఉంటే అంత ఎక్కువ పేరు ప్రతిష్ఠలు ఆవిడికి వస్తాయి.

శానయ్య—మీ అమ్మాయిని నాకివ్వద్దని నీకు సలహా యిస్తున్నాను. ఇప్పుడేనా గ్రహించుకో ?

రాజాలు—ఛి ! వెధవప్రాణం పోయినాసరేగాని, నేను మాట తిరగను. మాపిల్లని మీకే యిచ్చి తీరతాను.

శానయ్య—(నవ్వుతూ) పోనీ, మీరు మాట తప్పినందుకు నేను ఏమీ అనుకోను లెండి.

రాజాలు—ఒక మాట చెప్తాను వినండి. మీయందు నాకుండే గౌరవం ఎల్లాంటిదంటే, అవతల ఓ మహారాజువచ్చి మా అమ్మాయిని పెళ్లాడతానన్నా సరే, వాడికి కన్యాదానం, పిల్ల దాన్ని తమ చేతుల్లో ఉంచాలి గాని, మరోటుండదా ?

శానయ్య—మీరు నాయందు ఇంత ఆదరణ చూపినందుకు కృతజ్ఞుణ్ణి. కాని, మీ అమ్మాయిని పెళ్లాడడానికి వీలులేకుండా వచ్చిందని చెప్పడానికి సాహసిస్తున్నాను.

రాజాలు—ఏమిటీ ? నువ్వు మా అమ్మాయిని పెళ్లాడవ్ ?

శానయ్య—ఆడను.

రాజాలు—ఏం ? నీకేంవచ్చిందీ ?

శానయ్య—ఏంలేదూ ! నేను పెళ్ళికితగను. పైగా, మానాన్నా, మాతాతా, మరి మా గోత్రంలో ఎవళ్లూకూడా పెళ్ళి చేసుగోడం ఆనవాయితు లేదుట.

రాజాలు—చూశావా. ఎవరియిష్టం వారిది. బలవంతం ఎక్కడా పనికిరాదు. కాని మొదట నువ్వు మా అమ్మాయిని పెళ్లాడతానన్నావు. అంతా సిద్ధం అయింది. ఇప్పుడు నువ్వు

వెనక్కి తీస్తున్నావు.. కాబట్టి, నేను ఏం చెయ్యగలనో చూస్తాను ఒక్కక్షణం ఉండు.

(అని లోపలికి వెళతాడు)

శానయ్య—ఏమిటో అనుకున్నాను. వీడు కాస్త నయమే. ఇంత త్వరగా ఈ బంధం తెంపుకోవచ్చు అనుకోలేదు. పెంక తాతే మేలుకుండబట్టి గండం తప్పింది. కొంచెం ఆలస్యమైతే స్థిమితంగా ఏడవ వలిసొచ్చేది. వస్తున్నాడు.

రాజాలు—(వచ్చి, నవ్వి) అల్లానే కానియ్యచ్చండీ

శానయ్య—నామాట పోటోయినందుకు నాకు మనస్సులో ఎంత విచారంగా ఉందనుకున్నారు?

రాజాలు—దానికేంగాని, ఇవి చూడండి. పెద్దరకం చాకులు! షస్సు! మీకేది కావాలో చూసుకుని, ఒకటి తీసుకోండి.

శానయ్య—(వెర్రి మొహం వేసి) నాకా?

రాజాలు—చిత్తం.

శానయ్య—ఎందుకది?

రాజాలు—మీరు మీ మాట తప్పినందుకు మీకు బహుమతి.

శానయ్య—అంటే?

రాజాలు—దెబ్బలాటల్లో, కొందరు కేకలేసుకుని, తిట్టుకుని, గొడవపడతారు. చడీచప్పుడూ కాకుండా పన్లు చెయ్యాలని మా మతం. తమరి అంగీకారం పుచ్చుకుని, అనుజ్ఞ తీసుకుని, మనం ఒకరిగొంతుకలు ఒకరు నిశ్శబ్దంగా నరుక్కో వాలని

నామనవి.

శానయ్య—ఇదేం బహుమతీ పీనత్తి బహుమతీ !

రాజా—ఏమో ! మీరు పిల్లనేనా ఒప్పుకోండి, కత్తియేనా పుచ్చుగోండి.

శానయ్య—తమకి విధేయుణ్నేగాని, దేవుడు నాకీ గొంతుక ఇచ్చింది, కత్తిపెట్టి పొడిపించుగోడానికి గాదు.

(తనలో) ఇంత అమర్యాదగా మాట్లాడతాడేం, పీనుగూ!

రాజాలు—అయినాసరే, ఇల్లా జరపడానికి, తమ సెలవు పరీక్షిస్తున్నాను.

శానయ్య—వీల్లేదు, చాల్లెండి ఎవడేనా నవ్వి పోతాడు.

రాజాలు—త్వరగా రండి. నాకు వేరే పనుంది. పెళ్ళి ఆడరు కాబూ !

శానయ్య—ఆడను.

రాజాలు—(కర్రతో శానయ్యని రెండుకొట్టి) అల్లాయితే మీరు నోరెత్తకూడదు. నేను అన్నీ యథావిధిగా చేసే మనిషిని. మీరు మాట తిరిగిపోయారు. నేను పోట్లాడమన్నాను ! మీరు జంకారు. మిమ్మల్ని నేను దంచాను. ఇదంతా లా ప్రకారం రైటు. కాదని మీరు ఏ మొహం పెట్టుగుని అనగల్రో చెప్పండి.

శానయ్య—(తనలో) ఓరి శని వెధవా ! చావగొడుతున్నాడేం మారీనూ !

(పైకి) ఏమిటయ్యా నువ్వనేది ? నేను కత్తి సాం చెయ్యలేను,

చాకు సాం కూడా నాకు తెలియదు.

రాజాలు—నిజంగా?

శానయ్య—నిజంగా.

రాజాలు—అల్లాయితే పెళ్ళాడు.

శానయ్య—ఆ ఁను.

రాజాలు—(కర్రతో మళ్ళీ రొండుకొట్టి) తమ అనుజ్ఞ తరవాత యిద్దుముగాని కెండి. ప్రస్తుతం మిమ్మల్ని నేను కొట్ట వలసి ఉంటుంది.

శానయ్య—కొట్టకురా, నిన్ను చంపెయ్యా!

రాజాలు—నాకూ ఎంతవిచారంగా ఉంది? కాని గత్యం తిరంలేదు. అయితే మీరు ఓ సమాధానం చెప్పే వరకూ మిమ్మల్ని వదలడం అశాస్త్రీయం!

(అని మళ్ళీ కర్ర ఎత్తుతాడు)

శానయ్య—ఓరి నీ మొహం మండా, పెళ్ళే చేసు కుంటానయ్యా!

(కుడివేపునించి గబగబా సుయ్య వస్తాడు)

సరయ్య—సుముహూర్తం గావును, శానయ్యా! నువ్వు నన్ను నీ పెళ్ళికి రమ్మని పిల్చావ్! పెళ్ళంటే, దెబ్బలపెళ్ళి అనా నీఉద్దేశం?

శానయ్య—నాయెదం పోదూ! స్నేహితుడికి జాలి లేకపోతే, శత్రువుకి ఉంటుందా?

(అని ఖిన్నుడై పోతాడు)

సరయ్య—ఆగండి, రాజాలుగారు ! ఏమిటిసంగతి ?

రాజాలు—సూవత్తూ సిద్ధం అయింతరువాత నా కూతుర్ని పెళ్ళాడతనని కూచున్నాడు. కాని, పెళ్లాడే వరకూ నేను వారిని చాఁగొట్టవలసిన అవసరం వచ్చింది.

సరయ్య—ఏమయ్యా ?

శానయ్య—కాదయ్యా, ఇంగాకా మీఅమ్మాయి చంద్రుడితో గుసగుసలాడుతోంది. నే విన్నాను. నాడబ్బుని పెళ్ళాడుతోందిటగాని, నన్ను కాదుట ! నా అనంతరం వాళ్ళిద్దరూ పెళ్ళి చేసుగుంటారట !

సరయ్య—అందుకని, నాసలహా ఇప్పుడేనా వినపడుతుందా!

శానయ్య—ఇంకావ్వి (అని లెంపలు కొట్టుగుని) న పడక పోతుందా ?

సరయ్య—(ఒక కాగితంముక్క తీసి) అల్లాఅయితే ఈకాగితం మీాద సంతకం చెయ్యి !

శానయ్య—(చేస్తాడు.)

సరయ్య—మీా అమ్మాయిని పిలవండి రాజాలుగారు !

రాజాలు—అమ్మాయి ! (అని పక్కకి చూసి పిలుస్తాడు)

శాంత—(వస్తుంది)

సరయ్య—శానయ్యని నువ్వు డబ్బుకోసం మాత్రం పెళ్లాడుతున్నానని నీ ప్రియుడైన చంద్రుడితో చెప్పావుట, నిజమే ?

శాంత—ఆహా, నిజమే !

సరయ్య—అయితే విను. శానయ్య స్థిరాస్తి నలభై

ఎకరాలు అల్లాఉండవే. అతనికి రొఖ్ఖం నాలుగు వేలుంది. ఆసొమ్ము నీ కిచ్చేస్తే నువ్వు అతణ్ని పెళ్లాడ్డం మానేస్తావా ?

శాంత—ఆ. నాకు ఎప్పుడూ కూడా చంద్రుడి మీదే ప్రేమ.

సరయ్య—శానయ్యా తన నాలుగువేలూ భద్రం గారనే ఒక లక్షాధికారి దగ్గిర దాచుకున్నాడు. రామావుయ్య దగ్గిర అతని యిప్పులు ఆరువేలయింది. అది యీావత్తూ శానయ్య నీకు విలియా వేశాడు. నువ్వు భద్రంగారి దగ్గిర వసూలుచేసుకో. ఇదిగో కాగితం.

శాంత—(కాగితం చూసుగుని) ఇంత గొప్ప సలహా చెప్పి నందుకు మీాకు మేం కృతజ్ఞులం.

సరయ్య—రాజాలు గారూ! చంద్రుడిగాణ్ని రమ్మని సుముహూర్తం దాటకుండా కార్యం జరపండి.

రాజాలు—(లోపలికి వెళ్లి చంద్రుణ్ని వెంటపెట్టుగువచ్చి) అమ్మాయి! రా!

(అని యిద్దరి చేతులూ కలిపి) అమ్మయ్య! ఇక ఈ పిల్లవూ చీ నీది. (వెడుతూ తనలో) నూా అమ్మాయి ఎవణ్ని పెళ్లాడితేం గాని, నాకు బరువు తగ్గింది.

(రాజాలూ, శాంతా, చంద్రుడూ ఎడమవేపుకి నిష్క్రమిస్తారు.)

సరయ్య—(వాళ్లంతా నిష్క్రమిస్తూండగా) శానయ్యా! మనం మరి వెడదాం రా! (అని కుడివేపుకి జరుగుతూండగా

శానయ్య వెనకాల నడుస్తాడు. నడుస్తూ)

శానయ్య—నెత్తురూ చీమూ ధారపోసి కూడబెట్టిన డబ్బు గంగపాలు చేశావు కదా, సరయ్యా! అయినా సరేలే! నీమాట నాకు గురి!

సరయ్య—ఏంజేస్తాం! నువ్వు ఇంకా విన్లేదు కావును. భద్రంగారు లక్షాధికారి అయినా, సంపూర్ణంగా దివాలాతీశాడు. నీ అప్పులో ఒక్క చిల్లిగవ్వైనా వెనక్కి రాదు. ఆ పత్రం నువ్వు ఎల్లానూ నాలిక గీసుకునేదే కదా, పోనీ వాళ్ళమీద పారెయ్యమన్నాను!

శానయ్య—మళ్లానా! చాలా మంచిపని చేశావు. డబ్బుపోతే పీడాపోయింది గాని, నీ నర్మయూ అది తప్పించి యీ "వద్దంటే పెళ్లి".

(నిష్క్రమిస్తారు)

—



ఘ ట న



ఘటన

["మోలియర్" రచించిన ప్రహసనాలలో ఒక దానికి ఇది అనుసరణం, చాలవరకు అనువాదం. ఇది, 7—3—1932 తారీఖున ఆర్ట్సుకాలేజీలో, యం. యస్. హెచ్. తాంప్సన్ దొర గారి అధ్యక్షతక్రింద జరిగిన సభాసందర్భంలో మొదటిసారి ప్రదర్శించారు)

పాత్రలు.

1. త్రివిక్రమం—ఒక గృహస్థు
2. నీలగిరి—కమలని ప్రేమించినవాడు
3. శానయ్య—నీలగిరికి సేవకుడు
4. కమల—త్రివిక్రమం ఇంట్లో ఉన్న కోయపిల్ల
5. పనసయ్య—నీలగిరికి తండ్రి
6. హంసరాజు—పనసయ్యకి ఇష్టుడు

పాత్రధారులు.

1. త్రివిక్రమం—ఉమిరి సోమేశ్వరరావు
2. నీలగిరి—పుచ్చా పూర్ణానందం
3. శానయ్య—ముగ్గిరాల సత్యనారాయణ రావు
4. కమల—ఐ. భావనాచార్యులు
5. పనసయ్య—ఎన్. వెంకయ్యపంతులు
6. హంసరాజు—సోమంచి యజ్ఞన్నశాస్త్రి

రంగం-1

(కుడివేపునించి నీలగిరి ప్రవేశించి)

నీలగిరి—సరేలే, చంద్రుడూ! కాస్సేపు! వెనక, నేను హేమలతను ప్రేమించినప్పుడు, నువ్వూ దాన్నే ప్రేమించావు ఇప్పుడు, నేను కమలకోసం ఇదవుతూంటే నువ్వూ కమలకోసమే యత్నిస్తున్నావ్! బాగా తయారవుతున్నారు! చూద్దాం, ఎవరు నెగ్గుతారో!

(కుడివేపునించే, శానయ్య వస్తాడు)

నీలగిరి—ఏమోయ్! శానయ్యా!

శానయ్య—చిత్తం! ఏమిటి సంగతి?

నీలగిరి—సంగతా! కావలసినంత! నా మోహవ్యాపారం! అంతా భ్రాంతిగా అభాండంగా ఉంటోంది. ఇటీవల నేను హంస రాజుగా రమ్మాయిని మానుకుని కమలని మోహిస్తూంటే, చంద్రుడూ ఆపిల్లనే ప్రేమిస్తున్నాట్ట విన్నావా? వాడి దిష్పకాయి చేష్టలు!

శానయ్య—చంద్రుడా! కమలనా! ప్రేమిస్తున్నాడూ!

నీలగిరి—కళ్ళకి అడ్డుకుంటున్నాడంటే నమ్ము!

శానయ్య—చిక్కే!

నీలగిరి—ఇంకా నెమ్మదిగా అంటావేం? అంచేత నాకు మా చెడ్డకోసం వస్తూంది. అసలు నాకు భయమేమిటిలే? నువ్వున్నావుగా నాకూ! నీకూ ఎవ్వడూ ఎత్తు వెయ్యలేడు.

నువ్వు సేవక చక్రవర్తివిగాని, సాధారణ సేవకుడివా మరి!

శానయ్య—అయ్యా! ఇక మాటలు ఆట్టే ఖర్చు చెయ్యకండి. అవసరం ఉన్నప్పుడు ఇల్లానే మమ్మల్ని అందలం ఎక్కించి చిక్కుతోలగడంతోటే ఏదో చిశాకు తెచ్చుగుని చెప్పచ్చుగు కొడతారు.

నీలగిరి—అబ్బా, సరేగాని, కాస్సేపు కమల గురించి మాట్లాడు, నీకు పుణ్యం ఉంటుంది! ఆ అందం చూస్తే, ఆ అమ్మాయి గొప్పవంశంలోనేపుట్టి కారణాంతరంవల్ల ప్రస్తుతం త్రివిక్రమంగారి యింట్లో దాసీ అయి ఉందని అను కుంటాను.

శానయ్య—లోపల అనుకోండి, ఈమాట చెబితే మీ నాన్న కర్రుచ్చుగుంటాడు! అసలు మీ వైఖరిచూసి ఆయన ఎప్పుడూ ధుమధుమలాడుతూనే ఉంటాడు. హంసరాజుగారి హేమలతని తమరికి ముడెడితేగాని మీకు కుమరురాదని ఆయన నాతో చెప్పాడు. ఊరూ పేరూ తెలియని కమలని మీరు ప్రేమిస్తున్నారనిగనక ఆయనవింటే ఆయనకోపం అట్టే చెలరేగిపోయి తుపానులోకి దిగుతుంది. అందులో మీరు కొట్టుగుపోవచ్చు!

నీలగిరి—చాల్లే! ఇదా! నువ్వు నాకు చెప్పడం?

శానయ్య—అహాఁ, ఉన్న సంగతి మనవి చేశాను.

నీలగిరి—(కోపంగా) నీసంగతీ నీసలహా నాకక్కర్లేదు. 'నౌఖరు' వాడొకడు నీతి బోధచేస్తూంటే వినే శాపతుకాదు

మంది. నాకు కోపం రావడం నీకు లాభం లేదు.

శానయ్య—(తనలో) కొంచెం అందుకుంది (పైకి) అబ్బే! ఊరికే అన్నానండీ! సహజంగా ఉండే వ్యాపారాలు శానయ్య వద్దంటాడా! నాకు మంచితనం తప్ప రెండోది అక్కర్లేదు... అంచాకని మీనాన్న చెప్పిన చవట మాటలు వినక, మీ మనస్సు చెప్పిన రీతిగా నడవండి. ఈ ముసిలిఘటాలు ఊరుకోలేక, శ్రీరంగనీతులు చెప్పి, కాలవశంచేత తమరు జాగ్రత్తగా ఉండకలసొచ్చి, యువకుల్ని కూడా అల్లా ఉండమంటారు...నా మజాకా మీకు తెలుసు, పంపండి మరి.

నీలగిరి—ఈమాట నచ్చింది! లోగడ నేను నా బాధ కమలకి నివేదించాను. ఆ అమ్మాయి నామాట కొట్టిపారెయ్య లేదు. కాని, ఇప్పుడు చంద్రుడు ఒకడు అడ్డొచ్చాడు. అందుచేత, నువ్వు ఏం ఎత్తు వేస్తావో, ఏం వ్యూహం పన్నుతావో, ఏం బోను ఒగ్గుతావో! నీప్రజ్ఞంతా చూపెట్టి చంద్రుడి ఆట కట్టెయ్యాలి!

శానయ్య—అయితే కొంచెం ఆగండి (తనలో లాగ) ఇప్పుడు ఏలేమిటీ!

నీలగిరి—మంచి ఎత్తు

శానయ్య—అబ్బ! ఉండండీ! ఏకతొందర. నాది నిదానించే బుర్ర! ఆఁ అదీ! మీరు...కాదు... అక్కడికి వెళ్లి...

నీలగిరి—ఎక్కడికి?

శానయ్య—అది మంచిది కాదు. నేను ఒక మోస్తరుగా...

నీలగిరి—ఏమోస్తరు?

శానయ్య—అది నెగ్గదు. పో- ఓపనిచేస్తే...

నీలగిరి—ఎవరు ? ఏ పని ?

శానయ్య—ఏమో ! నేనెరగను.

నీలగిరి—అబ్బ ! చెబుతావా, లేదా ? నాకు మతి పోతోంది.

శానయ్య—పోనీండి ! మనకెప్పుడు ధనం ఉండాలి. త్రివిక్రమం మన్యపువర్తనం చేస్తాడు. కోయవాళ్లు వీడికి కొంత బాకీపడి యిచ్చుకోలేక యీపిల్లని తాకట్టుపెట్టి వెళ్లారు. అదీగాక, త్రివిక్రమం, డబ్బుకోసం లెంపకాయలూ, గడ్డీ వగైరా తినేస్తాడు. ఆడబ్బు వాడిమొహాన్ని కొడితే, ఆపిల్లని మనకి అమ్మేస్తాడు. కాని, మీనాన్న కాయివ్వడు. మీదగ్గిర దమ్మిడీలేదు. ఆగండి. కమలను దాచింది ఈగదిలోనే. అదే కిటికీ. పక్కని తొక్కివచ్చామండీ ! ఆ అమ్మాయి ఇల్లా వస్తూంది.

(ఎడమనించి, కమల వస్తుంది)

నీలగిరి—ఇట్టి దివ్యసుందర విగ్రహం నాదృష్టి పథాన్ని పడేటట్టుచేసిన ఆదేవుణ్ని నేను ఎల్లాస్తోత్రం చెయ్యాలో తెలియటంలేదు. ఆ నేత్రాలేకదా నాకీబాధ కలిగించాయి !

కమల—నావల్ల ఇంకోరికి బాధకలుగుతుందని నేను అనుకోలేదు. ఒకవేళ, ఆబాధ నానేత్రాలే కలిగించినట్లైతే అది, నాఆజ్ఞ లేకుండా జరిగిన పని అన్నమాట !

నీలగిరి—బాధంటే సరిగ్గా బాధేఅని నాఅభిప్రాయంకాదులే!

శానయ్య—అయ్యా! సందర్భం మరిచిపోయి తమరు మేఘమండలంలో ఊరేగుతున్నారు. ఉన్న సంగతి మాట్లాడి తమరు త్వరగా ఇవనండి.

(లోపల్నించి త్రివిక్రమం "కమలా" అని కేకేస్తాడు)

శానయ్య—నే చెప్పాలా?

వెధవకర్మం! ఆ ముసలాడు, పానకంలో పుడకలాగ ఇప్పుడే రావాలీ!

శానయ్య—సరే. మీరు తప్పుకోండి. ఆయన్తో నేను మాట్లాడతాను.

(నీలగిరి, కుడివేపున దాక్కుంటాడు, ఎడమవేపు నించి త్రివిక్రమం వస్తాడు)

త్రివిక్రమం—(కమలతో) బయటికి ఎందుకొచ్చావ్? అవసరం ఏముంది రావడానికి? నువ్వెవరితోనూ మాట్లాడ కూడదని నేను ఆర్డరు వెయ్యలేదూ?

కమల—అయ్యా కోపం చెయ్యకండి! కొంతకాలంకిందట నాకు ఈ యోగ్యుడి పరిచయం అయింది. ఇతణ్ణి అనుమానించ వలసిన అవసరం లేదు!

శానయ్య—వీరేనా? త్రివిక్రమం మహానుభావులు?

కమల—అవును.

శానయ్య—స్వామీ, విధేయుణ్ని. ఇంత పేరుగల ప్రభువుని చూసేసరికి నాకు పట్టరాని ఆనందం అవుతోంది.

త్రివిక్రమం—అయ్యా, విధేయుణ్ని. ఏమి సెలవు?

శానయ్య—అయినా, తమరు పనిమీదఉన్నట్టునారు. ఒక్క మాట చెప్తాను.... ఈవిడ పరిచయం నాకు ఉంది.

త్రివిక్రమం—అయితే ?

శానయ్య—ఈవిడకి సోది చెప్పడం తెలుసు. ఒక విషయం కనుక్కోవాలని వచ్చాను.

త్రివిక్రమం—ఏం ? నీకు మాయవిద్యలుకూడా తెలుసునా ?

కమల—మామూలు విద్యలే తెలుసును.

శానయ్య—(సకిలించి) నేను టూకీ తేలుస్తాను! మా యజమానిగారు మనస్సు పాడై ఉన్నారు.

కమల—(కళ్ళు మూసుగుని) అవును! ఒకపిల్లని గురించి!

శానయ్య—మాతల్లే, మాల్లే! నిజం, నిజం, ! ఆయన ఎల్లా నేనా ఆపిల్ల దగ్గిరికి వెళ్ళి, తన ప్రేమయొక్క తీవ్రత చెప్పాగోవాలని ఏకబాధపడుతూన్నారు. కాని, ఆయనయొక్క ప్రేమనిధి మీాద ఒకశక్తి అవహించి ఉంది. దీనికితోడు ఆయనికి శత్రువు ఓడు బయల్దేరాడు. ఇప్పుడు ప్రశ్న ఏమిటీఅంటే, మా యజమానికి ఆపిల్ల దక్కుకుండా, దక్కదా ? నిజం మీానోటంట రావాలి గాని, కడంవాళ్ళ లెక్క నాకు లేదు. అందుకనే మిమ్మల్ని అడగడం.

కమల—మీా యజమానికి జన్మరాశి యేది ?

శానయ్య—కుంభరాశి గావును! మొత్తంమీాద ప్రేమ చాంచల్యం లేని రాశే.

కమల—సరే తెలిసింది. ఈపిల్ల పేరుకూడా తెలిసింది.

నువ్వు మరి చెప్పనక్కరలేదు. ఇప్పుడు ఈపిల్ల కష్టాలలోఉన్నా తన ఆత్మగౌరవం నిలబెట్టుకునే మనస్స్థైర్యం, కలిగి ఉంది. ఈమొగుట్టు ఇతరులు గ్రహించలేరు.

శౌనయ్య—ఏమండీ! జ్యోతిషంయొక్క ప్రభావం!

కమల—మీయజమాని నిశ్చలుడై సన్మార్గంలో ఉంటే ఈ పిల్ల అతనికి దక్కడంలో అసంభవం ఏమీలేదు.

శౌనయ్య— ఈపిల్లకి పైన ఓడు అధికారి పోగ యాడుగదా, శనిలాగ!

కమల—అదే పెద్దచిక్కు!

(నీలగిరి ఇవతలకొచ్చి వీళ్లని చూస్తాడు.)

శౌనయ్య—(తనలో) ఓరి, తెలివితక్కువా! పెద్ద దెయ్యంలాగ మమ్మల్ని భాటంగా ఎల్లాచూస్తున్నాడో, ఎడంగా ఏడవమంటేను!

కమల—అందుకని, నీవిప్పుడు ఏమిచెయ్యాలంటే......

నీలగిరి—(పూర్తిగా మధ్యకి వచ్చి) అయ్యా! త్రివిక్రమం గారు! క్షమించాలి, ఇతడు నానమ్మిననౌఖరు. నా ఆజ్ఞ చొప్పునే ఇతడు మీదగ్గిరకి వస్తా. నేనే ఇతణ్ణి పంపింది. (అని తనప్రజ్ఞకి తను నవ్వుకున్నట్టు నవ్వి) ఈ అమ్మాయిని గురించి మీతో మాట్టాడి, మీరు కోరినడబ్బు మీకిస్తే, మీరు ఈపిల్లని ఇచ్చేస్తారేమో కనుక్కుందామన్నాను.

శౌనయ్య—(తనలో) ఓరి, నీ మొహం తగలెయ్యా!

త్రివిక్రమం—ఇదా, సంగతి! ఇందులో ఎవణ్ణి నమ్మడం!

వీడోమాటా, వాడోమాటానూ !

శానయ్య—అయ్యా ! తమరికా ఎరగరుగావును. ఈయనకి మతిలేదండి. శలకాయలోది రాసిడిమట్టి కూడా కాదు, ఉత్త చాదం. ఎరగరూ !

త్రివిక్రమం—ఎరుగకనుతే. నేను ఎరుగున్నది నేను ఎరుగుదును. మీారు ఏకో చేసేరకమే. (కమలతో) లోపలికిపో. ఇల్లాంటి సాహసపను మరిచెయ్యకు.

(కమల ఎడమ వేపుకి వెళుతుంది)

ఇక మీారు తుంటరిరకం ! మరెప్పుడూ ఇల్లాంటి పిచ్చి పిచ్చి వేషాలు వెయ్యకండి, కోదండం తీయించగల్ను.

(ఎడమకి నిష్క్రమిస్తాను.)

శానయ్య—బాగాగా జరిగింది. న్యాయానికి మద్దర్కీ మెత్తగా ఉతకవలిసింది పైపెచ్చు. నువ్వు అసలు రాకపోతే ఏంకొంప మునిగి పోయిందయ్యా ! పైగా, ఉడుంగుని చక్కా వచ్చి నే చెప్పినదంతా అబద్ధం అంటావేమిటి, తెలివి మద్దెప్పు చవటమ్మలాగ !

నీలగిరి—నేను నిజం చెప్పాను, తప్పా ?

శానయ్య—అబ్బో ! చెప్పావు. ఇంతకంటె ఎక్కువ చేస్తారని ఎవడనుకున్నాడు ! పప్పులో కాలెయ్యడం పోటీలో తమరిదే బహుమతీ.

నీలగిరి—ఏదో శాస్త్ర ప్రమాణం వచ్చింది. దానికి అంత బ్రహ్మాండం చేస్తావేమిటి ? ఎల్లానో కమ్ముకోలేం అంటావా !

బాబ్బాబు ! నువ్వే ఎదో ఎత్తు లేవదియ్యాలి. నేనంటే వ్యాపారం పాడవుతుందేమో ! కోప్పడకు మరి. నేను పోతాను.

శానయ్య—మీరు చెయ్యగల వాటిల్లో అదే మంచిపని. ప్రస్తుతం.

(నీలగిరి కుడివేపుకి నిష్క్రమిస్తాడు. శానయ్య ఇటూ అటూ పచారు చేస్తూంటాడు కుడివేపునించే పనసయ్య వస్తాడు)

శానయ్య—దణ్ణాలండి, పనసయ్య బాబుగారు !

పనసయ్య—మా నీలగిరి ఎడీ ?

శానయ్య—నాకీవేళ కనిపించలేదండీ ? అబ్బో ! అబ్బాయి గారు సామాన్యులా !—...అయితే, బాబూ ! మన పొలం లోంచి ఎవడో మనిషి వాడొచ్చాడు, తమకి కనపడ్డాడా ?

పనసయ్య—ఎందుకొచ్చాడూ ?

శానయ్య—పొలం తవ్వుతున్నారట. తవ్వుతూంటే, ఒక చోట, గునపాలు దిగడం మానేసి ఖంగు ఖంగున పైకి ఉబకడం మొదలెట్టాయిట ! తీరాచూస్తే, డబ్బులు నిండిఉన్న గంగాళాలుట.

పనసయ్య—సరేలే. ఎవ్వరితోనూ చెప్పకు.

(అని కుడివేపుకి పోతాడు)

శానయ్య—చిత్తం. (అని నవ్వుతూంటాడు)

రంగం-2

(కుడివేపు వెనకనించి నీలగిరీ, ఎదరనించి శానయ్యా వస్తారు)

నీలగిరి—నేను ఓమంచి పనిచేశాను.

శానయ్య—చిత్తం. ఏమిటి ?

నీలగిరి—ఓ డబ్బుసంచీ దొరికింది. అది హంసరాజు పారేసుకున్నాట్ట. పట్టికెళ్ళి ఇందాకా ఇచ్చేశాను.

శానయ్య—ఏడవలేక పోయారు పోదురూ! ఇందాకానే, నేనూ విన్నాను.

నీలగిరి—ఏమి పొగరుగా ఉంది నీకూ!

శానయ్య—కాదండీ! మీనాన్నా హంసరాజూ ఎప్పుడూ కలిసి ఉంటారు. అందుకని హంసరాజుమీద ఎత్తునడపడానికి వీల్లేదు. ఇంతలో దైవాద్యా మీనాన్న విడిగా కనిపించాడు. అతన్ని పక్కకి తప్పించాను. తరవాత, హంసరాజుని కలుసుకుని, వాణ్ని నిమ్మళంగా ప్రేమకబుర్లలో పడగొట్టి, నడుమ్మీ కనిపెట్టి, వాడి సంచీ లాగి పక్కనిపారేసి, వాణ్ని సాగనంపిన పిదప అది తీసుకుని మనికి ఉపయోగించుకుందాం అని వచ్చి చేడితిని గదా, మీరు అది పుచ్చుకుని, "ఇదుగోనండోయ్" అంటూ ఎగడకపోతేం ? పీటచెక్కలాగ ఏమూలో కూచోక

నీలగిరి—అది నువ్వు తస్కరించి కిందపడేశావా ? అరెరె, నాకు తెలియదే ! (అని చిటికె వేస్తాడు)

శానయ్య—(తనుకుడా చిటికేసి, వెక్కిరించి, ఆడుతూ).

అరెరె! నాకు తెలియదే! మీకు బుర్రపోతే తెలియను. మీరు అన్నీ తగలపెడుతూంటే, నావల్ల కాదండీ!

నీలగిరి—నేను ఇక్కణ్నించి చాలా జాగ్రత్తగా ఉంటాను! ఎరక్క అల్లా చేశాను. మరిచూడు నాప్రజ్ఞ! నువ్వు ఏదో పన్నాలి బాబ్బాబు (అని బతిమాలు కుంటాడు)

శానయ్య—నరే. ఉండండి నాది అసలు మెత్తని మనస్సు. నమ్మినచోట సాయం చెయ్యకుండా ఆగలేను. శ్రమలేకుండా మీరు మూట ఒళ్లో పణ్నిస్తారా? అప్పుడే మరోయెత్తు వేసేశాను! మీరు మళ్ళీ అవకతవకపని ఓటిచేస్తే మాత్రం మొదటికొస్తాం.

నీలగిరి—చ ఛ. ఈమాటుచూద్దూ......ఏమిటి యెత్తు?

శానయ్య—మీనాన్నగారు స్వర్గస్థులైనా రనే వార్తవేసి పాకించి వచ్చాను—ఆతాత్తుగా ఒళ్లు కొయ్యబారి ఆవలించే శారని.

నీలగిరి—మానాన్న ఇంట్లో ఉండగానే!

శానయ్య—హంస రాజు సంచీలాగే యెత్తుకోనం పక్కకి తప్పించాసని చెబుతూంటే వినరేం?

నీలగిరి—పక్కకి అంటే?

శానయ్య—పొలం పంపించాను. అక్కడ పని వాళ్ళు తవ్వుతూంటే, కాసుల్తోనిండిన గంగాళాలు గునపాలకి గోచరించాయి అని ఆయన్తో అనేసరికి ఆయన అక్కడికి పరుగూ; ఆయనేకాదు, ఊళ్ళో సహాంమంది అటుథౌడూ! ఇప్పుడు

మనం మీనాన్నగారికి అంత్యక్రియలు జరిపేయత్నం చేస్తూ
న్నట్టు నటించాలి

ఈ సంగతి హంసరాజుకికూడా చెప్పి-చాను. మీరు ఆచాటున నుంచోండి. నేను హంసరాజుని పిల్చి అతడితో మాట్లాడుతూంటాను. కొంచెసేపటికి మీరు కూడారండి.

(నీలగిరి కుడిపక్క దాక్కుంటాడు)

శానయ్య—(ఎడమ వేపుకి నడిచి) హంసరాజుగారూ!

హంసరాజు—ఆం (అంటూ, వస్తాడు)

శానయ్య—ఈవార్త వినేసరికి మీకు ఆశ్చర్యం వేసిపోయి ఉంటుంది.

హంసరాజు—అదే! విపరీతపు మరణం!

శానయ్య—ఆయనదే లోటు. ఇంత దారుణపు పనికి ఆయన్ని క్షమించకూడదు. నేను క్షమించను.

హంసరాజు—కాస్త తీసుగోడానికేనా ఆయనకి తీరుబడి లేకపోతే.

శానయ్య—మరణానికోసం ఇంత తొందరంటూ ఎక్కడా చూడలేదండీ.

హంసరాజు—పాపం నీలగిరి!

శానయ్య—ఆయన విచారంలో కేవలం మునిగిఉన్నాడు తలకాయ గోణ్ణెట్టి కొట్టుకున్నాడు. తనుకూడా తండ్రితో పోతానంటాడు. తండ్రి విగ్రహం అతని కంటపడితే అతడు ఇంకా ఏమి ప్రమాదం తెస్తాడో అని అప్పుడే ఆశవాన్ని కట్టేశా

సండి.

హంసరాజు—అయ్యో పాపం! అప్పుడే ఎందుకు కష్టేశావ్? నేనింకా చూతాం అనుకున్నానే! పైగా ఒకవేళ ఇంకా జీవం ఉందేమో! ఇల్లాతొందరపడి కొందరు హాస్యాలుచేస్తూంటారు.

శానయ్య—ఆవిషయం నేను గారంటీగా చెప్తాను! అందుచేత, నీలగిరి తనతండ్రికి అంత్యక్రియలు శుభ్రరంగా చెయ్యదల్చుకున్నాడు. అతని రాబడి మీకు తెలిసిందే. కాని, అతడు, ఇంకా ఏదీ! కుర్రాడు. ఆస్తిఅంతా కాగితాల మీదేఉంది. అందుకని, తమర్ని ప్రార్థించి ఒకచెయ్యి పట్టమ్మని నన్ను పంపించాడు.

హంసరాజు—అవునవును.

(అని ఎడమవేపుకి వెళతాడు. శానయ్యకూడా వెంబడిస్తాడు. అప్పుడే వాళ్ళిద్దరూ వెనక్కివస్తారు ఈలోపల నీలగిరి కుడివేపు నించివచ్చి, ఎవరకూచుని, తలవంచుకుని, విచారం అభినయిస్తాడు.

హంసరాజు—ఊరుకో! నీలగిరీ! మీనాన్నకి యెంతలో వచ్చింది పాపం! శానయ్య మంచివాడేమరీ! అయితేం, మృత్యువుకి మొహమాటం ఏమిటి? పొద్దున్న కలకలలాడుతూ ఉన్నాడు.

శానయ్య—అయితేనేమండీ! చిటికెలో బోలెడంత జరిగిపోతూంటుంది.

నీలగిరి—అయ్యో (అని ఏడుస్తాడు)

హంసరాజు—ఊరుకో వెఱ్ఱినీలం! ఇంతాచేసి, మీ నాన్న కూడా ఓ మనిషేకదా! మృత్యువుని తప్పించుగుని ఎవడు బతగ్గలడూ!

నీలగిరి—అయ్యో!

హంసరాజు—మరోటీ. మృత్యువు, నోటీసుకూడా లేకుండా, మనుష్యుల్ని లాక్కుపోతుంది. దానికి జాలేమిటి?

నీలగిరి—నాయనోయ్!

శానయ్య—మీ సమదాయింపు వ్యర్థం. ఇతణ్ని విచారం చుట్టబెట్టింది.

హంసరాజు—ఈ దుఃఖం పోదు, నాయినా. ఏదో కొంత వరకేనా మారిచిపో.

నీలగిరి—బాబోయి!

హంసరాజు—ఇదిగో. మీనౌకరు చెపాడు, సొమ్మిగా వాలని. ఈ డబ్బు తీసుకోని. అంత్యక్రియలు శ్రద్ధగాచేసెయ్.

నీలగిరి—అయ్యో! అయ్యో!! నాయనో!!!

(అంటూ సొమ్ము అందుకుంటాడు)

శానయ్య—చూశారా! ఆమాట అనేసరికి వీడికి విచారం వెయ్యిరెట్లు అవుతోంది.

హంసరాజు—లెక్కచూస్తే, మీకు నేను ఇంత ఇవ్వనక్క ్లేదేమో! అయితేం, నువ్వు ఇది కావలిసినంత వాడేసుకో.

నీలగిరి—అయ్యో!—(అని ఏడుస్తూ కుడివేపుకి పోతాడు)

శానయ్య—మా యజమానికి ఎల్లాంటి దుఃఖం వచ్చిం

దండీ (అని ఏడవబోతాడు)

హంసరాజు—శానయ్యా! శాస్త్రరత్నముక్క నాకిప్పిస్తే బాగుండును.

శానయ్య— (వినిపించుగోకుండా) ఒక్కడే కొడుకు గూడాను.

హంసరాజు—ప్రపంచంలో ఏదీ నమ్మేటందుకు వీల్లేదు.

శానయ్య—అయ్యో ఉండండీ

హంసరాజు—శాస్త్ర ముక్క రాయించు.

శానయ్య—ఆయన ఇంతవిచారంలో యెల్లా రాస్తారూ? —ఆయన కాస్త స్థిమితపడడం—తప్పకుండా మీకు రత్నము తెస్తాను. సెలవు. నాకు కూడా గుండె కరిగిపోతోంది. వెళ్ళి, అతణ్ని కలుసుగుని, పూర్తిగా రాగానే తెగాని, తోచటం లేదు.

(అని కుడివేపుకి పోతాడు)

హంసరాజు—ఈ ప్రపంచంలో అన్నీ ఠక్కులే.(అని ఎడమ వేపుకి వెళ్ళిపోతూండగా పనసయ్య వస్తాడు)

హంసరాజు—(కుడివేపుకి జరిగి)—చచ్చాన్రా దేవుడా? వడ పుడుతోంది! ఏమిటి! పనసయ్య మళ్ళీ బతికాడేం? (గుటక వేసి) బాబోయి! ఇతని ఆత్మకి శాంతి చాలలేదా యేమిటి చెప్మా! పోయింతరువాత పాపం ఎంత చిక్కాడో! కళ్ళు గుంటలు పడ్డాయి! నామీదకి రాకు!

పనసయ్య—అల్లా అనవసరంగా భయపడిపోతున్నావేం?

హంసరాజు——నువ్వు, కొంతదూరాన్ని ఆగి, ఎందుకొచ్చావో చెప్పు. నాదగ్గిర సెలవుపుచ్చుకోడానికే ఇంత శ్రమ పడ్డావంటావా, నాకు అంత గౌరవం అనవసరం! నీ జీవుడికి శాంతి చాలకపోతే, శాంతి చేయిస్తాను. నన్ను మాత్రం ఇలా భయ పెట్టకు.

పనసయ్య——నా కెంత కోపం వచ్చినా, నవ్వుకూడా వస్తోంది.

హంసరాజు——అయ్యో, ఏమిచోద్యం! చచ్చిన వాడికి నవ్వుకుడా ఏమిటి?

పనసయ్య——ఇదేం హాస్యమూ? లేక నీకు పిచ్చిపట్టిందా? బతుకున్న వాళ్ళని చచ్చినట్టు కడుతున్నావేం?

హంసరాజు——ఇప్పుడేగా నిన్ను కట్టేసింది?

పనసయ్య——నాకు తెలియకుండా నే నెల్లా పోయానుచెప్మా.

హంసరాజు——శానయ్య నీ మరణవార్త చెప్పగానే నాకు మరణాం అంతపని జరిగింది.

పనసయ్య——నీకు ఇప్పుడు మెలుకువా, నిద్రా? నువ్వునిజంగానే నన్నెరగవ్?

హంసరాజు——నీశరీరం వెనకటికిమల్లేనే ఉంది. కాని ఏ ప్రేతము ఎల్లమూగుతుందో! నువ్వు లావెక్కావు, మొహం చూస్తే భయం వేస్తోంది నన్ను ఇ తటితో వదిలిపెట్టు.

పనసయ్య——మరోఅప్పుడు దీనికంతకీ నేనూ నవ్వేసిఉందును. నామరణవార్త ఒకటీ, నా పొలంలో ధనం దొరికిందన్నవార్త ఒకటీ, ఈరెండూకుడా ఆ శానయ్య పీమగు కల్పించాడు.

వాడు తుచ్ఛుడు, నీచుడు, లుచ్చా! వగని లుచ్ఛా యెందు కేనా తగును.

హంసరాజు—అల్లాయితే నాకు ప్రోకీవేశాడం టావా! పోని ముట్టుగుచూద్దాం. (ముట్టుగుని) పాపం పనసయ్యో! కొని నా మతిమండిపోనూ! ఈ సంగతి ఎవరిత్రోటీ అనకున్మీ, ఎదేనా ప్రహసనం రాయగలు నామీన! కాని, పనసయ్యోయ్! నాదగ్గిర వాళ్లిద్దరూ ఒక వెయ్యి పట్టిగెళ్ళారు, నిన్ను పాతేసి నీకు అంత్యక్రియలు జరవడానికంటూ!

పనసయ్య—అదీ కిటుకు! నీ కర్మం! ఆ డబ్బుసంగతి నాకు తెలియదు. నేవెళ్ళి ఈశానయ్యమీద రిపోర్టు ఇస్తే, వాడుదొరికితే, ఎంతడబ్బైనాసరే ఉరి తీయించేస్తాను.

(అని ఎడమవేపుకి వెడతాడు)

హంసరాజు—(ఒక్కడూ) ఎంతమూర్ఖుణ్ని! తుంటరపీనుగల మాటలునమ్మి, ఒక్కపూటలో చూస్తూండగా బుద్ధీ డబ్బూ కుడా నష్టపోయాను. ఇక నగవచ్చు.

(అని కుడివేపుకి వెళ్లబోతూండగా నీలగిరి వస్తాడు)

ఆఁ! నీలగిరి ఇల్లా వస్తున్నాడు.

(ఆలోచిస్తూ పచారు చేస్తాడు)

నీలగిరి—(ప్రవేశించి) ఇక ఇదెట్టి ఆ పిల్లని కొనెయ్యడమే (అనుకుంటాడు)

హంసరాజు—(అతిదీనంగా) "ఏం నాయనా! విచారం కొంత తగ్గించుకున్నావా?

నీలగిరి—(ఇపుడు మొహం ఇంకా విచారంగా పెట్టి) ఎల్లా తగ్గుతుందీ! (అని చీదాలి)

హంసరాజు—పోయినవాళ్ళు మళ్ళీ రారు! నువ్వు అల్లానే కాస్త బండకెత్తి తిరగాలి. అయితే, చూడూ, ఓమాట చెప్పా లనుకున్నాను, ఇందాకా నీ కిచ్చినడబ్బులోకొన్ని మారనినాణాలు ఉన్నాయి. తొందర్లో అల్లా ఇచ్చేశాను మంచివి. ఇప్పుడు తెచ్చాను. ఈ కాలంలో ఎక్కడచూసినా ఫోర్జరీలే, దిక్కుమాలింది. అందుకని అనుమానించకుండా డబ్బు తీసుకోడం భయంగా ఉంది.

నీలగిరి—మారని సరుకు నాకేమీ కనిపించలేదే ?

హంసరాజు—నువ్వు కుర్రాడవు, నీ కేం తెలుసూ, నాకు తెలియాలిగానీ!

నీలగిరి—అయితే ఇదిగో మాట. పిరాయించండి.

హంసరాజు—అన్నీ యింతే ?

నీలగిరి—ఇంతే ?

హంసరాజు—అయితే సరే. అమ్మయ్య. (అని డబ్బు లాచుకొని) మరి దయచెయ్యి. ! లుచ్ఛావేషాలేస్తావ్ నాదగ్గరా ! రాయల్లా ఉన్నమనిషిని పట్టుకొని పోయాడంటావు ? ఒఁడికే ఇంతచేసినవాడవు, నేను పిల్లనిచ్చి మామగార్నైతే, నన్నేం చేద్దువో ! నీకు పిల్లని ఇవ్వావలసిందే ? సిగ్గుబిడియాలుండవూ ? నడునడు (అని కుడివేపుకి పోతాడు)

నీలగిరి—(తెల్లబోయి). అప్పుడే ఎల్లా పట్టుకున్నాడు నన్ను

పీడూ!

(ఎడమవేపునించి నవ్వుతూ శానయ్య వస్తాడు)

శానయ్య—మనది, ఏం అదృష్టం అండీ? ఎవరు నెగ్గగలరు ఇల్లా? ఆరుసార్లు పురుషత్తు ఇచ్చాను ఎవణ్నైనా నెగ్గమనండి! కమలని కొనుక్కొస్తాను, ఏదీడబ్బు!

నీలగిరి—(దీనంగా) శానయ్యా! చక్రం తిరిగి పోయింది.

శానయ్య—అంగ తేమిటి;

నీలగిరి—హంసరాజు, ఆ మాటలో కొన్ని పొరపాటులూ, కరోడాలూ ఉన్నాయి, పిరాయిస్తాను, మాట తెమ్మని కొట్టే శాడు.

శానయ్య—హాస్యమా?

నీలగిరి—నిజమే!

శానయ్య—ఒట్టు!

నీలగిరి—ఒట్టు! నాకు భయంగానే ఉంది, నీకు కోపం వస్తుందని.

శానయ్య—నాకు కోపం ఎందుకూ కమల ఖైదులో? ఉండనీ, మాననీ చంద్రుడువెళ్ళి కమలని కొనుక్కోనీ మాననీ నాకెందు కీగోల!

నిలగిరి—అప్పుడే అంత విర   మాట్లాడితే ఎల్లాగోయ్ శాస్త్రప్రమాదం చివర్నేగా వచ్చింది నావల్లా? ఇది మినహా యిస్తే, నేను ఏడుపుపార్టు బాగా అభినయించలేదూ?

శానయ్య—అందుకనే మీరు స్వంతఖర్చు మీద ఓ

మొదలు చెయ్యించుగో. డి.

నీలగిరి—సరేనోయి! తప్పునాది. మరి నువ్వు సాక్ష చెయ్యకపోతే ఎల్లా ?

శానయ్య—విధేయుణ్ని. నాకు తీరుబడిలేదు.

నీలగిరి—బాబ్బాబు! బతిమాలుతున్నాను.

శానయ్య—నేను విసిగించుగోను.

నీలగిరి—నువ్వు కనికరించకపోతే, నేను చచ్చి పోవాలి.

శానయ్య—మహారాజులా!

నీలగిరి—కత్తి తీస్తా!

శానయ్య—దివ్యంగా.

నీలగిరి—సెలవ్. దయుంచు. శానయ్యా!

శానయ్య—సెలవు. దయుంచండి, నీలగిరిగారు!

నీలగిరి—నిజమే ?

శానయ్య—ఇంకా చూస్తారేం ?

నీలగిరి—నే పడిచేసుగుంటే నాబట్టలు లాగ వచ్చునా

శానయ్య—ఇదంతా నటనే అని నాకు తెలియదనా ? న నడవండి!

రంగం-3

[నల్లటికోటూ, తలకి ఎర్రగళ్ళ రుమాలూ, కాలికి కడియ ధరించుగుని మన్యపు వర్తకుడు వేషంలో నీలగిరి కుడివే సించి వస్తాడు. శానయ్య వెనకాలే వస్తాడు.]

శానయ్య—ఈ వేషంలో మీారు బాగానే ఉన్నారు.

నీలగిరి—ఈ కొత్త పన్నాగంతో నాకు కొంత ఆధారం కలిగించావు, నీధర్మమా అని.

శానయ్య—నా కోసం ఎప్పుడూ అంతే. బుస్సుమంటుంది. అప్పుడు ధాం ధూం అంటాను. అల్లాఅంటే ఎంతో అనక పోయినా అంతే అసలు.

నీలగిరి—నేను నీ మేలు మరుస్తానా ?

శానయ్య—దానికేం లెండి గాని, ఈ సాగనక మీారు ఏదేనా ప్రమాదం తెస్తే, దాన్తో ఆఖరు. మీా వేషానికి కావలసిన ముక్కలు అంతటా వచ్చాయా, ఇప్పటికేనా ?

నీలగిరి—వచ్చాయిగాని, నువ్వు త్రివిక్రమం గాణ్ణి ఎల్లా దువ్వావు ? ఎల్లా బుట్టలో వేశావ్ ?

శానయ్య—ఏదో తంటాలు పడ్డాను. అతని ఘోషతా నాదే అయినట్టు మాట్లాడాను. అతనికి శత్రువులు బహుల్దేరి కుట్ర చేస్తున్నారన్నాను. వన్ని అంగాల్లో చేరమంటే చేరనని చెప్పాడన్నాను. రోజులు మంచివి కావన్నాను. వెధవ నష్టంటే నాకూ మంటన్నాను. నా డబ్బూ దస్కం మూనత్తూ అతని దగ్గిరే దాచుకుంటా నన్నాను. దాన్తోటి లొంగాడు. తన గతించిన కొడుకు ఎల్లానో బతికినట్టూ, వాణ్ణి తను చూసినట్టూ తనకి రాత్రి కలొచ్చిందంట, ఆ కథంతా చెప్పాడు. ఆ కథని బట్టే గా! ప్రస్తుతం మనం ఈవేషం వేస్తూంట.

నీలగిరి—నాకు తెలుసులేస్తూ, ఇందాకా చెప్పిందే !

శానయ్య—తమకు ఎన్నిమాట్లు చెబితేం, ఏ చిన్న అంశంలోనో దూకేసి ఊరుకుంటూరు.

నీలగిరి—అబ్బ, ఇకనడూ! ఈ వేషంలో ఎంత సేవని ఉండడం ?

శానయ్య—ఎక్కడా మరీ దురుసుగా వెళ్ళకూడదు. వెడితే ఎదురు దెబ్బలు తగుల్తాయి. తమ తల గట్టిది. ఏ సంగతీ అందులో ప్రవేశించదు; మేకు కూడా దిగదు. అందుకని మళ్ళీ వినండి.

నీలగిరి—నీకింత చాదస్తం పట్టుకుందేం ?

శానయ్య—చిత్తం. వినండి. మన పన్నాగ ప్రకారం, త్రివిక్రమం వెనకటి పేరు గణపతి. అతను మన్యంలో సువర్ణదేశంలో వజ్రపురంలో మకాం. అక్కడ ఏదో రాజద్రోహం చేసి, పట్టుకుంటారని రాత్రికి రాత్రి ఇక్కడికి లేచొచ్చాడు. ఆ వచ్చేటప్పుడు పెళ్ళాన్నీ, కొడుకునీ, కూతుర్నీ వొదిలేసివచ్చాడు. వచ్చిన కొద్దిరోజులకే భార్యా, పిల్లా, తప్పిపోయినట్టు తెలిసింది. ఎన్నాళ్ళకీ వాళ్ళు రాలేదు. అల్లాంటి విచారంలో కొడుకుని దగ్గిర ఉంచుకొని భరించలేక, సింహపురం ఉత్తరం రాసి, ఆ పసిబాల్లుణ్ణి అక్కడ చదువుకి పెట్టాడు. ఇది జరిగి ఇప్పటికి 15 ఏళ్లు అయింది. ఇదీ అతని కథ!—ఇక మన సంగతి! మీరు సువర్ణదేశపు వర్తకులు. ఆయన కొడుకుని తమరు చూసినట్టూ, ఎరిగి ఉన్నట్టూ, ఇప్పుడు నాటకం ఆడాలి. ఆయన భార్యనీ కూతుర్నీ కుడా బానిస స్థితిలోంచి తమరు

డబ్బోసి విడిపించిట్లు చెప్పాలి. మరి మీరు కూడా ఎందుకు తీసుకు రాలేదంటే, ఆ గర పనిమీద ఉండు నే వచ్చేశాను నా వెళ్ళాలే వాళ్ళు బయల్దేరుతారు, అనిచెప్పాలి. ఇప్పుడేనా పాఠం బాగా తెలిసిందా? ఎదో దిక్కుతోచాలి జవాబుచెప్పి మళ్ళీనాకు పీకమీదికి తెస్తారా?

నీలగిరి—ఇన్ని మాట్లు చెప్పడం ఎందుకండి! నాకు మొదటిసారే తెలిసి పోయింది.

శానయ్య—అల్లాయితే నే వెళ్ళి ఉపక్రమిస్తాను.

నీలగిరి—మాట మాట! ఆయన కొడుకు ఎల్లా ఉంటాడో వర్ణించమని ఆయన అడిగితే?

శానయ్య—కష్టమేమిటి! కాని ఒక సంగతి లెండి. ఆ అబ్బాయి చిన్నప్పటికి మల్లేనే కూచున్నాడా ఏమిటి మారకుండా? ఎదో బాగానే ఉన్నట్టు వర్ణించుకుపొండి.

నీలగిరి—అల్లానే! అయితే, నన్ను ఒక వేళ ముసిలాడు ఆనవాలు పట్టి పోల్చేస్తే!

శానయ్య—ఈ సంగతీ చెప్తానుగా! మీ జ్ఞాపకం ఏడిసినట్టే ఉందండీ! మిమ్మల్ని ఒక్కనాడేగా, అతను చూసింది! పైగా, ఈ గడ్డం, వేషం ఇవన్నీ ఉన్న మీదట, నేనే మిమ్మల్ని పోల్చుగోలేక పోతున్నాను, ముసిలాడి వశమా?

నీలగిరి—అవును, నిజమే. కాని, సువర్ణదేశంలో, ఏ భాగంలో?

శానయ్య—అబ్బ! చివరకి మీరు అంతా తగలేస్తారు! —పశ్చిమభాగంలో.

నీలగిరి—ఆ ఊరు పేరు ఏమిటంటే?

శానయ్య—నా నెగ్గే వ్యాపారం కాదు. బండాపురం! నన్ను ఊయాల కదలనీయరు అంతా వచ్చేసుంటారు. ఊరు పేరేనా జ్ఞాపకం లేదు, డజనుసార్లు చెప్పించుకున్నాకట!

నీలగిరి—సరే. చెప్పు, పద.

శానయ్య—ఈ మాటేనా సజావుగా ఉండండి. మీ స్వంత పైత్యం ఇందులో కలపకండి.

నీలగిరి—అబ్బ, ఊరుకో, ఎప్పుడూ నీకు అపనమ్మకమే.

శానయ్య—జాగ్రత్త! ఆ అబ్బాయి పేరు, ప్రసాదు—చదువు సింహాపురంలో—గురువు రామోజీ—త్రివిక్రమం వెనకటి పేరు గణపతి!

నీలగిరి—ఏమిటది! నేనెక్కడికి వాజమ్మననా, చవటననా?

శా—ఆ, వాళ్లకి చేసుపేమో అని.

(శానయ్య ఎడమపక్కకి నడిచి, త్రివిక్రమంగారిని పిలుస్తాడు. త్రివిక్రమం వస్తాడు)

శానయ్య—వీరేనండి, నేను తమతో చెప్పిన వర్తకులు.

త్రివిక్రమం—సంచిది. నాకు తిరిగి మంచి రోజులు రావడానికి కారణం దేవుని దయ.

శానయ్య—మీరు కలగన్నారు, సామాన్యులా! కలలు అబద్ధం అనేవాళ్ళని ఇప్పుడు ఎండెయ్యాలి?

త్రివిక్రమం—(నీలగిరితో) అహహ్హా! మీ ఋణం నేనెట్లా తీర్చుకోగలను? నాకు శుభవర్తమానం చెప్పడానికి వచ్చిన [illegible] నే నేం ప్రత్యుపకారం చెయ్యగలను?

నీలగిరి—బ్రాహ్మణుల అనవసర.

త్రివిక్రమం—(శాస్త్రయ్యతో) ఈ సువర్ణ పుస్తకంలాంటివి వాణ్ణి ఎక్కడో గాని చూశావా శాస్త్రి, శాంతమ్మ! [illegible] చాలకుండా ఉంది!

శాస్త్రయ్య—నేనూ ఇప్పుడు ఆ మాటే మీతో అనాలి అనుకుంటూ ఉంటే మీరే అన్నారు. మనిషిని పోలిన మనిషి ఉంటూంటాడు.

త్రివిక్రమం—అల్లాయితే, మా శంకరుడు మీకు కని పించాడూ?

నీలగిరి—చిత్తం. కనిపించాడండి, త్రివిక్రమంగారు.

త్రివిక్రమం—తన సంగతి మీతో చెప్పడంతో, నన్ను గురించి కూడా మీ దగ్గిర ముచ్చటించాడేం?

నీలగిరి—అహా! ఓ లక్షసార్లు మిమ్మల్ని వర్ణించాడు.

శాస్త్రయ్య—(నీలగిరితో) అబ్బ! అన్ని సార్లెందుకూ? కొన్ని తగ్గించకూడదూ!

నీలగిరి—మీ రిప్పుడు సరిగ్గా ఎల్లా ఉన్నారో అల్లా, విగ్రహం, మొహం, రీతి, అచ్చంగా ఇల్లానే వర్ణించాడు.

త్రివిక్రమం—(అనుమానిస్తూ) అప్పటికి వాడికి ఆరేళ్ళ వయస్సుగదా, ఎల్లా వర్ణించగలిగాడు నన్నూ?

శానయ్య—పేగు సంబంధం గనక మీా విగ్రహంయొక్క ఛాయ ఆ కుర్రాడి హృదయంమీాఁద అల్లా ముద్దర కొట్టినట్టు ఉండిపోతుంది.

త్రివిక్రమం—సరే చాలు. ఆ అబ్బాయి ఎక్కడ ఉండగా వొఁదలిపెట్టి వచ్చారు మీారూ ?

నీలగిరి—వంటాపురం !

త్రివిక్రమం...ఆ దేశంలో ఈ పేరే వినలేదేం ?

శానయ్య—(తనలో) హారి, త్వాష్ట్రిం! (త్రివిక్రమంతో) తమకు తెలియలేదు గావును. అతని ఊహా "బండాపురం" "బ" అన్నా "వ" అన్నా ఒకటే కాదూ ! అదీ ! "డ" అనే అక్షరమే కటువుగా పలికితే "ట" అవుతు ది.

త్రివిక్రమ—అదా ! నాకు చెబితే గాని తెలియ లేదుస్మీ. "మానాన్న ఫలానా ఊళ్ళో ఉన్నాము, మీారు వెళ్ళి కలుసుకోండి" అని మీాతో అన్నాడా, మావాడు ?

శానయ్య—(తనలో) సమాధానం చెప్పకుండా దిమ్మలా నుంచున్నాడు. (చేతులు తిప్పి నీలగిరికి కొన్ని సంజ్ఞలుచేసి, అనంగతి త్రివిక్రమం కనిపెడుతూన్నట్టు గ్రహించి, చెడీలో చెయి తప్పుతూన్నట్టు అభినయించి) చిన్నప్పటి చెడీ జ్ఞాపకం వచ్చింది. అప్పుడు చెడీలో నే ఎరుగున్నంతవరకు, నాకు చాలిన చెయ్యిలేదు. అందుకని, చెడీరంగంలోకి దూకేటప్పుడు అందరూ నాకు మొక్కి మరీ వెళ్లేవారు. నా బహుమతులు చాలా భాగం చెడీవే.

త్రివిక్రమం—అప్పటి నీ చెడీసంగతి, ఇప్పుడు నాకెందుకులే! (నీలగిరితో) నాకు అప్పట్లో ఏం పేరని అన్నాడు, మా అబ్బాయి, మీతో?

శానయ్య—(రాగ ధోరణిగా) గణాపతీగ అఅఅ ఆను, దేవునికి మీ యందు ఎంతదయ!

నీలగిరి—అదీ, మీ పేరు. ఇప్పటిది అరువు పేరు.

త్రివిక్రమం—అయితే, తను ఏఊళ్లో పుట్టినట్టు చెప్పాడు, మా వాడూ?

శానయ్య—వజ్రపురం నుంచి దేగాని, కొన్నాళ్ళకి విసుగుపుట్టచ్చు!

త్రివిక్రమం—అబ్బా, ఏమిటయ్యా! చెవికింద, ఏక లొడ లొడా!

నీలగిరి—ఆతను పుట్టింది వజ్రపురంలో!

త్రివిక్రమం—చిన్నప్పుడు చదువుకి అతణ్ణి ఎక్కడికి పంపించానన్నాడు?

శానయ్య—(గుండె బాదుకుని) పాపం! ఆగురువున్నాడు, చూశారా, రామోజీ!—సింహాపురం కాపురస్తుడు—అతడు మీ అబ్బాయికోసం ఎంత పాటుపడి ఉంటాడో!

త్రివిక్రమం—ఊరుకోమంటే!

శానయ్య—(తనలో) ఈ సంభాషణ ఇంకాస్సేపు జరిగితే, కొంప మునగడమే.

త్రివిక్రమం—ఇంకా వాళ్ళ వృత్తాంతం చెప్పండి!

శానయ్య—(ఆవలించి) ఈ వేళ నాకిదేమిటో గాని, ఏక ఆవలింతలు! (అని చిటికేస్తూ) అయ్యా! త్రివిక్రమం గారు! వారు పాపం ఇప్పుడే వచ్చారు. కాస్త ఫలాహారం అయింతరువాత మళ్ళీ కనుక్కుందాం.

నీలగిరి—నాకేం ఏమీ ఫలారం అక్కర్లేదు.

శానయ్య—ఎంత మంచి వాడవయ్యా! కొత్తల్లుడా! నీ ఆకలే నువ్వెరగవ్!

త్రివిక్రమం—లోపలికి రండీ, అప్పాలు తే.

(అని వాళ్ళిద్దర్నీ ఎడమ వేపుకి తీసుకుపోతాడు)

రంగం-4

[ఎడమ వేపునుంచి శానయ్య, నీలగిరి కాఫీ వగైరాలు స్వీకరించి వస్తూన్నట్టు వస్తారు)

శానయ్య—ఇల్లాంటి దారుణ ప్రమాదాలు చేస్తూంటే మన పన్నాగం వీధిని పడుతుంది.

నీలగిరి—ఏమిటోయ్, అస్తమానం, వెధవకోప్పడ్డం నువ్వూనూ! ఏమిటి నువ్వు తగాదా పెట్టేదీ? ఈ వేషం అంతా నేను మెడల్సు పొందేటట్టు అభినయించలేదూ?

శానయ్య—మాటల్లో అవకతవక పోనీ సర్దుకు ఏడిచాననుకోండి. చేష్టల్లోనూ అంతే? ఎంత ప్రేమ ఉంటేమట్టుకు! గుంభన అక్కర్లేదూ?

నీలగిరి—నా అంత గుంభనగా ఎవ్వడూ ఉండలేదు. నేను

కమలతో మాట్లాడంగే?

శానయ్య—మాట్లాడకపోతే సరా? కాఫీ తాగివచ్చినవాన్నే పట్లోనూ. సంసారంలో కలిగించవలసిన అనుమానాలు కలిగించేశాను.

నీలగిరి—ఏం జేశావమ్మా?

శానయ్య—(నెక్కిరిస్తూ) ఏం జేశానమ్మా! ఏం జేశానో ప్రతీవాళ్ళకీ తెలిసింది. బల్లదగ్గిరికి కమలవచ్చి కూర్చున్నది లగాయితూ రెప్పవెయ్యకుండా ఆపిల్లని చూడడమే. కడవాళ్ళ మాటలు మీరు వినిపించుకోనేలేదు. ఆ అమ్మాయికి దాహమైతే, మీరు తాగడం ఆగ్లాసే తోలవకుండా పుచ్చుకుని. ఆపిల్ల ఏదేనా సరి పారేస్తే, అది మీప్లేటులో వేసుకున్నారు. సరి, బల్లకింద మీకాళ్ళు ఊరుకున్నాయా? మీపాదం పెట్టి ఆపిల్లపాదం తొక్కారు. తొక్కడంలో పరాధ్యానంగా, అపానిసింగాడి పాదం మూడుసార్లు అదిమారు. ఆయన, ఏమిటో తెలియక, కుక్కల్ని చచ్చేట్టు కొట్టించాడు. ఇవేనా అక్కడ చెయ్యవలసిన చేష్టలూ? నాకు చెమటపట్టి, చచ్చినంతపనిజరిగి, ఇవతల ఎప్పుడు పడుదునా అని కూర్చున్నాను.

నీలగిరి—సరే. నువ్వు ఇంతగా గోలపెడుతున్నావు గనక, ఇకముందు ముందు జాగ్రతగా ఉంటాను, చూడు.

శానయ్య—పోదురూ! మీరు జాగ్రతగా ఉంటారు, నేచూస్తాను. రెండూ నిజమే!

(ఎడమవేపునించి త్రివిక్రమం వస్తాడు.)

త్రివిక్రమం—(వచ్చి) రహస్యమా?

శానయ్య—అబెబ్బే! మీా కట్రాడి వయిసమే మాట్లాడు తున్నామండీ!

త్రివిక్రమం—మీాకు దయఉండబట్టి! ('లగిరితో') వీరితో రెండు ముక్కలు మాటాడాలి, సెలవా?

నీలగిరి—సరే.

(త్రివిక్రమం శానయ్యని ఎడమవేపు ఎదటికి తీసుగొస్తాడు)

త్రివిక్రమం—నేను లోపలికి ఎందుకు వెళ్లొచ్చానో తెలుసా?

శానయ్య—తెలియదు, చెప్పండి.

త్రివిక్రమం—మా దొడ్లో, చెట్టు ఓటుంది, తాతల్నాటిది. దానికొమ్మ ఒకటి కొట్టి దాల్లోంచి (అభినయిస్తూ) ఇంత లావుకర్ర చెక్కాను. దాంతో ఇద్దర్ని వీపుమీాద ఉతకాలి! అదిచాలా అందంగా, ముళ్లు ముళ్లుగా, బరువుగా ఉంది.

శానయ్య—(కొంచెకొంచె నవ్వుతూ) ఇంత శ్రమా ఎవరినిమిత్తం?

త్రివిక్రమం—...ంను, నీనిమిత్తం తరువాత, ఈవర్తకుడి వేషంలోవచ్చినవాడి నిమిత్తం.

శానయ్య—(దీనంగా మొహంపెట్టి) ఏమిటి? వాను వర్తకుడు కానేకాడూ?

త్రివిక్రమం—ఛీ, నోరుముయ్! వాడేఅన్నాట్ట!-కనుక దగ్గిర సెలవు పుచ్చుకుంటూ—చుట్టుపట్ల ఎవరూ

వివరనకుని—"కసులకోసమే వేషంలోవచ్చాను" అని చెప్పాడట, మాదాసీసి వింది.

శానయ్య—చూశారా, ఎల్లావచ్చిందో! ఈమాటే నిజం అయితే, వాడుముందు నన్ను దగా చేశాడన్నమాట.

శ్రీవిక్రమం—ఆమాట ఋజువుచెయ్యి! వాణ్ణి చావ గొడదాం! రా!

శానయ్య—రండి సూరి! ..(తనలో) ప్రతీదీ తగల పెడుతూంటే, ఇదే బహుమతీ!

(ఇద్దరూ చెరో కర్రా పుచ్చుకుని, నీలగిరివేపు వెడతారు.)

శ్రీవిక్రమం—ఇదేనా పెద్దమనిషితరహా! వేషాలేసి మర్యాదస్తుల్ని వేళాకోళం చేస్తావ్?

శానయ్య—వాళ్ళశాబ్బుని చూశానంటావ్, ఎల్లాగో ఇంట్లో ప్రవేశించడానికీ?

శ్రీవిక్రమం—(నీలగిరిని కొట్టి) అవతలికి పో తక్షణం!

శానయ్య—(తను కూడా నీలగిరిని కొట్టి) ఇంకా పోవేంరా? ఎల్లాచూస్తావేం? శనగా?

నీలగిరి—(శానయ్యకేసి తిరిగి) ఆ మెయ్యా! అయ్యో! ఓరిలుచ్ఛా!

శానయ్య—దగాచేస్తే ఇంతేశాస్తి!

నీలగిరి—ఓరి శుంఠా! పెద్దమనిషిని ఇల్లా!...

శానయ్య—పో పో! లేకపోతే నిన్నిప్పుడు కొట్టానంటే మళ్ళీ...వెళ్ళాలి...

త్రివిక్రమం—(శానయ్యతో) చూశావే! అగు! ఇప్పుడు నాకు నవ్వొచ్చింది. నువ్వు లోపలికి రా.

(అని ఎవరికి వెడతాడు.)

శానయ్య—వీణ్ణి ఇంకా కొంచెందూరం కొట్టి వస్తాను. నడండి.

(కసివేసు చిరకాకూ గిరిని తరుముతున్నట్టు నటించి)

శానయ్య—ఓనాటు అనుకున్నాను కోపం రామక్క! వీడు ఎల్లాఉన్నట్టు!

నీ. గి.—ఛీ! పోరంబోకపీనుగా! మాటాడొచ్చావ్. పైగాను!

శానయ్య—నాకు మీమీద కోపం పోయింది.

నీలగిరి—నీకు కొట్టేకొట్టు బాకీ తీస్తాను!

శానయ్య—ఇంకా మీరే చేతులారా చేసుకున్నారు

నీలగిరి—నేనా?

శానయ్య—అవును. కమలతో మీరు మాట్లాడేటప్పుడు త్రివిక్రమం గారి దాసీని, సంగతియింతా విన్నాట!

నీలగిరి—పోనీ అది నా ఖర్మం! నీచేత దెబ్బల ప్రాలబ్ధం ఏమిటి నాకు?

శానయ్య—నన్నేం జెయ్యమన్నారు? అల్లా చేస్తేగాని, అనుమానం నామీదించి తప్పించుకోలేక పోయాను నేను.

నీలగిరి— పోనీ, అల్లాంటప్పుడు నువ్వు నన్ను నిమ్మళంగా నేనా కొట్టకూడదూ?

శానయ్య—ఆ త్రివిక్రమంగారు నాదగ్గిరే ఉండి చూస్తూంటే

నిమ్మళంగా ఎల్లాకొట్టడం? నా బుర్ర తీసెయ్యరూ? అదీగాక, మీరు చేసిన అభావచేష్టల్లో నేనిద్ద పల్లకి తమకి ఒకహాయమతి ప్రాణానికి నాకు దొరికిన అవసు ఇరిగిపా, నన్నెల్లా ఊరుకో మన్నారూ? క్రియచుట్కో, అయిందేదో అయింది. నామీద మీరు కనికరించుకుంటే, నేను మరో ఉపాయం చెబుతాను. ఈపాటికీ మీరు ఆగ్రహం తీసెయ్యాలండీ.

(ఎడమవేపునించి, పనసయ్యా, హంసరాజూ వస్తారు. వస్తూ, ఒకరిముఖం ఒకరు చూసుగుని నవ్వుకుంటారు)

పనసయ్య—ఎవరంటా? ఓరి! నీలగిరి! ఆ వేషం ఏమిటి? విచిత్రం వద్దంటే నువ్వు మానవేం?

శానయ్య—ఇదేమిటండీ పంథ్యా! కమలమ్మగారికోసం ఈయన వేషంమీద వెడితే, త్రివిక్రమంగారు ఈయనకి బా, దేహశుద్ధిచేశారు. కావలిస్తే పిలిచి కనుక్కోండీ, నాకు తెలియదు.

పనసయ్య—నిజమే?

శానయ్య—ఒట్టండీ!

పనసయ్య—అల్లాయితే ఉండు. త్రివిక్రమం! ఇల్లారా!

(ఎడమవేపునించి త్రివిక్రమం వస్తాడు)

త్రివిక్రమం—పనసయ్యా! హంసరాజుకేసిచూసి) ఇవిగో! ఏమిటి విశేషాలు!

పనసయ్య—నేనూ హంసరాజూ బజారెళ్లాం. అక్కడి సంగతి చెప్పవేమయ్యా!

హంసరాజు—ఇద్దరుకోయవాళ్లు-ఆడవాళ్లు-ఒకళ్లని ఒకళ్లు

దుమ్మెత్తిపోసు గుంటున్నారు. వాళ్ళవి మర్యాంటు. అందులో ఒకర్తె, "గణపతిగారి పిల్లని నేను పెంచుగుంటూంటే, నువ్వు తస్కరించి, ఎక్కడో అమ్మేశావుట" అని రెండో దాన్ని తిట్టిం ది. తరవాత వాళ్లు కలబడి, ఒకర్ని ఒకరు రక్తప్రవాహా లయేటట్టు రక్కుగుని చావుకి సిద్ధం అయినారు.

పనసయ్య—దాన్నిబట్టి ఈ కమల నీకూతురే అని మేం స్థిరపర్చుకున్నాం.

త్రివిక్రమం—(అతి సంతోషముతో) నిజమే! నిజమే అమ్మా!

(ఎడమ వేపునించి కమలవస్తుంది)

త్రివిక్రమం—తల్లీ!

కమల—నాయనా!

త్రివిక్రమం—దేవుడికి మనమీద ఎంతదయ వచ్చిందో విన్నావా?

కమల—వారు చెబుతూండగా, ఇంట్లోంచి విన్నాను.

పనసయ్య—కమల త్రివిక్రమం కూతురుగనక, మా నీలం ఆపిల్లని పెళ్లాడ్డం నాకిష్టమే!

త్రివిక్రమం—నాకూ ఇష్టమే.

కమల—నాకూను.

నీలగిరి—నేచెప్పిందీ అమాటే!

శానయ్య—నాకు పూర్వంనించీ ఇష్టమే. ఇంతకాలం ఇం దుకోసమే మేం యత్నిస్తూంటే, ఇది తప్పన్నారు. గొప్పవారి

కి ఒప్పుఅయితే, తప్పులన్నీ ఒప్పులే.

హంసరాజు——మరి వివాహముహూర్తాలు చెయ్యండి. మా హేమలతని చంద్రుడికిస్తున్నాను. ఆపెళ్లి ఈవేళే!

శాంతమ్మ——అందుకు అభ్యంతరమేమిటి. నన్ను ఏ పిల్లా వరించదుగాని! ఏంజేస్తాం! కానీ! నేను ఈవిషయంలో ఎంతో ఆరించా ఎత్తులు వేస్తోచ్చినా, ఈసంబంధం నాకు అనుమానంగానే ఉండేది, అసంభవం అనిపించేది. అయితేం? ఇంతకూ ఘట... ! ! ! !